జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 25 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 351 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , తిథి: సప్తమి - 07:04:22 వరకు, అష్టమి - 28:54:02 వరకు నక్షత్రం: కృతిక - 15:07:53 వరకు కరణం: వణిజ - 07:04:22 వరకు, విష్టి - 17:59:25 వరకు పక్షం: శుక్ల యోగం: ఐన్ద్ర - 07:23:14 వరకు, వైధృతి - 28:25:50 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ**

**మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్**

భోపాల్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి

మిగతా1 2లో..

## శశికళ కొత్త పార్టీ ప్రారంభం

పేరును త్వరలో ప్రకటిస్తానని వెల్లడి

చెన్నై,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నేత శశికళ కీలక ప్రకటన చేశారు. తమిళనాట కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. జయలలిత జయంతి

మిగతా 2లో..

# ఎంతకాలం ఉంటానో తెలియదు..

**అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు**

**నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య**



వాషింగ్టన్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు.

మిగతా 12లో..

# లొంగుబాటు

## మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

డీజీపీ ఎదుట లొంగిన ప్రధాన నేతలు

- లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న
- 40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు
- వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డీజీపీ
- కేవలం ఇక 11మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి
- ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం
- ప్రజల సమస్యల కోసం ఇకముందూ పోరాడుతాం
- లొంగిన మావోయిస్ట్‌లు దేవ్‌జీ, రాజిరెడ్డి వెల్లడి





హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో..



# మీ అరాచకాలను ఇక.. సహించేది లేదు

### మా నేతలను జైలులో పెడితే భయపడబోం

### నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్

### బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కేటీఆర్

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

**ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం**

**సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

హైదరాబాద్, ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు.

మిగతా 2లో..




## కేరళ.. ఇకనుంచి కేరళం

కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర క్యాబినెట్ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇకపై రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలిచేలా సంబంధిత బిల్లుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మలయాళీ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా నిర్ణయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. తమ రాష్ట్రం పేరును మార్చాలనే

మిగతా 2లో..

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు
- పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు
- ఇంటర్, టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ సేవలు
- హాల్‌టిక్కెట్ చూపిస్తే కోరిన చోట స్టాప్



హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం

మిగతా 2లో..

## 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

**అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి**

**పకడ్బందీగా పరీక్షల నిర్వహణ**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్**

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో..

## అంబర్‌పేటలో తీవ్ర విషాదం

**కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య**

**హోటల్ నడుపుతూ దర్జాగా బతుకుతున్న కుటుంబం**

**ఆర్థిక సమస్యలే కారణమంటూ సూసైడ్ నోట్**

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి

మిగతా 12లో..

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

**బస్ టిక్కెట్ పొందే సౌకర్యం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్,పిబ్రవరి 24(ప్రజాజ్యోతి): టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ

మిగతా 12లో..




# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

### తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ – ప్యూర్ – రేర్'

### 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

# సంపాదకీయం

## ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

మొదటిపేజీ తరువాయి..

తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు.

విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది.

## 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

మొదటిపేజీ తరువాయి..

కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్స్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా÷-జడెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్మర్గ÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖ్యూ.ఖ్యూ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

# లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై



రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దేవ్‌జీ మీడియాతో మాట్లాడుతూ.. 'అనారోగ్య కారణాల రీత్యా నేను లొంగిపోయాను. రహస్య జీవితం నుంచి బహిరంగ జీవితం గడపాలని భావిస్తున్నాను. దశాబ్దాల కాలం నుంచి నేను నమ్మిన సిద్ధాంతాల ప్రకారమే ప్రజల కోసం పనిచేస్తాను. ప్రజల సమస్యలపై ప్రజల్లో ఉండి పోరాటం చేస్తాను. త్వరలో రాజకీయ ప్రవేశం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భావిస్తున్నాను. మీరు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. నేను ఏది మాట్లాడినా అపార్థాలకు దారితీసే విధంగా ఉంటుంది. నేను రాజకీయ జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీరడిగే ప్రశ్నలకు నేను చెప్పే జవాబు.. రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించవద్దని అన్ని విషయాలు పంచుకోవడం లేదు' అని అన్నారు. మల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. చట్ట ప్రకారమే పోరాటం చేయాలని లొంగిపోయాం. మావోయిజం అనేది ఎప్పటికీ అంతం కాదు. కొన్ని ప్రశ్నలను ప్రభుత్వంతో చర్చిస్తాం. త్వరలో అన్ని ప్రశ్నలకు జవాబు చెప్తాం' అని అన్నారు.

## కోఠి ఎస్‌బిఐ ఎటిఎం కాల్పుల ఘటన

### కేసును ఛేదించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితులను వేటాడి పట్టుకున్న బృందాలు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి): నగరంలోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద గత నెలలో కాల్పులు జరిగిన కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించారు. ఈ కాల్పులకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వారిని పోలీసులు విచారిస్తున్నారు. జనవరి 31న కోఠి ఎస్‌బీఐలో నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన రిన్షద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అనంతరం అతడి వద్దనున్న రూ. 6 లక్షల నగదుతో పాటు బాధితుడి వాహనాన్నీ తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో రిన్షద్ కాలికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రిన్షద్‌ను ఆసుపత్రికి తరలించారు.

బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌బీఐ ఏటీఎం ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ చోరీ అనంతరం నిందితులు కాచిగూడ డీమార్ట్ సమీపంలోని ప్రార్థనా మందిరంలోకి వెళ్లి.. దుస్తులు మార్చుకున్నట్లు గుర్తించారు. తర్వాత వాహనాన్ని రైల్వే స్టేషన్ వద్ద వదిలేసి పరారయ్యారు. అక్కడి నుంచి వారు రైలెక్కి పారిపోయారా? లేక బస్సు కానీ ఇతర వాహనంలో కానీ వెళ్లారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలా నిందితుల్లో ఒకరిని ఫిబ్రవరి 16న హరియాణాలో అరెస్ట్ చేశారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అందుకోసం ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా రాష్ట్రాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు గాలించి ఎట్టకేలకు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది.

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

మొదటిపేజీ తరువాయి..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

## శశికళ కొత్త పార్టీ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా రామనాథపురంలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో కొత్త పార్టీ ప్రకటన చేశారు. కొత్త రాజకీయ చరిత్రను మనం చూడబోతున్నామని, కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ద్రవిడ ఉద్యమం స్ఫూర్తితో అన్నాదురై, పురట్చి తలైవర్ ఎంజీఆర్, పురట్చి తలైవి అమ్మ అడుగుజాడల్లో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. పేదలు, బడుగు వర్గాలు, సామాన్య ప్రజానీకం కోసం పార్టీ పాటుపడుతుందని, శత్రువులు, ద్రోహులను ఏరివేస్తామని శశికళ తెలిపారు. పార్టీ జెండాను ఈ సందర్భంగా శశికళ ఆవిష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగులు కలిగి, అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చిత్తరువులతో ఈ జెండా రూపొందింది. పార్టీ పేరును త్వరలోనే ప్రకటిస్తామని శశికళ తెలిపారు. 2016లో జయలలిత మరణాంతరం జరిగిన సంఘటనలను శశికళ గుర్తుచేసుకుంటూ, అప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా తనను ముఖ్యమంత్రి కావాలని కోరారని చెప్పారు. 'చిన్నమ్మా... మీరు తప్పనిసరిగా ముఖ్యమంత్రి కావాలి అని వాళ్లంతా నాతో అన్నారు' అని తెలిపారు. అయితే ఆ సమయంలో తాను వ్యక్తిగత పనులు ఉండటంతో అందుకు నిరాకరించానని, ఓ పన్నీరు సెల్వం ముఖ్యమంత్రిగా కొనసాగారని తెలిపారు. ఆ తదుపరి క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శశికళను అన్నాడీఎంకే పార్టీ నుంచి బహిష్కరించారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది ప్రథమార్ధంలో జరగాల్సి ఉన్నాయి.

## కేరళ.. ఇకనుంచి కేరళం

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపాదనలు మలయాళీ ప్రజల నుంచి ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కేరళను మలయాళంలో 'కేరళం' అని పిలుస్తారని.. ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ 2023లో ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అయితే.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కొన్ని మార్పుల అనంతరం కేరళ అసెంబ్లీ మరోసారి ఆ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ఇది ఇన్నాళ్లూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఎట్టకేలకు మంగళవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఢిల్లీలో ఇటీవల ప్రారంభమైన నూతన 'సేవా తీర్థం' భవనంలో జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశం ఇది. మొదటి తీర్మానాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమీక్షించిన అనంతరం.. కొన్ని సాంకేతిక మార్పులతో కేరళ అసెంబ్లీ రెండోసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్.. రాజ్యాంగంలోని మూడో అధికరణ ప్రకారం.. ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చిన అన్ని భాషలలో 'కేరళం'గా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ం

ప్రజాజ్యోతి



## కేటీఆర్‌కు టోల్ ప్లాజా దగ్గర ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ఘన స్వాగతం



**ఖానాపూర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కు నిర్మల్ జిల్లా సరిహద్దు గంజాల్ టోల్ ప్లాజా వద్ద మంగళవారం ఘన స్వాగతం లభించింది ఖానాపూర్ బి ఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ఖానాపూర్ నుండి తరలి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరామర్శించేందుకు వస్తున్న దశలో కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు ఘనంగా స్వాగతించి పూలమాలలతో సత్కరించారు రానున్న రోజుల్లో తిరిగి తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతుందని కాంగ్రెస్ కనుసల్లో పోలీసులు మెలగడం సూచనియమని కేటీఆర్ అన్నారు అనంతరం నిర్మల్ మీదుగా అదిలాబాద్ తరలి వెళ్లారు

## ఖానాపూర్‌లో వాసవి మాత నవమ వార్షికోత్సవం

- సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**ఖానాపూర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని ఉత్తర వాహిని గౌతమి నది తీరం పట్టణంలోని విద్యానగర్లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ నగరేశ్వర స్వామి సమేత సత్యనారాయణ స్వామి ఆలయ 9వ నవమ వార్షికోత్సవం గత రెండు రోజులుగా ఆర్యవైశ్య సంఘ ఆలయ కమిటీ అధ్యక్షులు మహాజన్ జలంధర్ గుప్తా తో పాటు ఆర్యవైశ్య భక్తుల ఘనంగా జరిగింది 9 సంవత్సరాలుగా ప్రత్యేక వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నక్రమంల వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ, సరస్వతి అన్వేషాచార్యుల ఆధ్వర్యంలో 24 మంగళవారం ఉదయం 10 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొని సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలతో పాటు వాసవి మాత జీవ చరిత్ర పారాయణం మహా అన్నదానంతో కార్యక్రమం ముగుస్తుందని తదితర కార్యక్రమాలను చూసి అమ్మ కృపకు పాత్రుల అవ్వాలని అధ్యక్షులు మహాజన్ జలంధర్ గుప్తా కార్యదర్శి రామలక్ష్మినారాయణ కోశాధికారి కూరగాయల విలాస్‌లు అన్నారు.

## అంబేద్కర్ దూరదృష్టితోనే కార్మికుల హక్కులు, కనీస వేతనాలు

- ఈఎస్ఐ వ్యవస్థాపక దినోత్సవంలో మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 24, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** డా.బి.ఆర్. అంబేద్కర్ దూరదృష్టితోనే కార్మికుల హక్కులు, కనీస వేతనాలు, సామాజిక భద్రత కోసం ఈఎస్ఐ కార్పొరేషన్ ఏర్పాటైందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈఎస్ఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సనత్‌నగర్‌లోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, ఈఎస్ఐసీ రీజినల్ డైరెక్టర్ రాజీవ్ లాల్‌తో పాటు అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అంబేద్కర్ తీసుకున్న చారిత్రక నిర్ణయాల వల్ల లక్షలాది కార్మిక కుటుంబాలకు ఆరోగ్య భద్రత లభించిందని మంత్రి అన్నారు. తన కుటుంబానికి కార్మిక సంక్షేమంతో ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. తన తండ్రి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో కార్మిక మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. గతంతో పోలిస్తే ఈఎస్ఐ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయన్నారు. వైద్యులు రోగులకు చికిత్సతో పాటు మానసిక ధైర్యం కల్పించాల్సిన బాధ్యత కూడా వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై విమర్శలు ఉన్నప్పటికీ, ఈఎస్ఐ ఆసుపత్రులపై పెద్దగా ఫిర్యాదులు రావడం లేదని తెలిపారు. పేదలకు అత్యవసర అవసరాలు విద్య, వైద్యం మాత్రమేనని స్పష్టం చేసిన మంత్రి, కార్పొరేట్ ఆసుపత్రులు భారీ ఫీజులు వసూలు చేస్తున్న తరుణంలో ఈఎస్ఐ వంటి సంస్థలు కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వైద్య సేవల విస్తరణకు కట్టుబడి ఉందని వెల్లడించారు. శంషాబాద్‌లో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి కేటాయింపుపై సానుకూలంగా స్పందించారని చెప్పారు. చెన్నూరులో 50 పడకలతో ప్రారంభమైన ఈఎస్ఐ ఆసుపత్రి ప్రస్తుతం పూర్తిస్థాయిలో సేవలందిస్తోందని తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 18 ఈఎస్ఐ డిస్పెన్సరీల నిర్మాణంపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈఎస్ఐ ఆసుపత్రిలో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొంటూ, అవయవదాతలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. చివరగా, ఈఎస్ఐ ద్వారా కార్మికులకు మరింత సమర్థవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.



### శ్రీ శబరిమాతాజీ ఆశ్రమ వార్షికోత్సవంలో

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





**నేను అమ్మ భక్తుడినే ఆశ్రమ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తా**

**నేరడిగొండ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** నేడు నేరడి గొండ మండలం లోని కుప్తి (కే) గ్రామంలో శ్రీశ్రీశ్రీ సద్గురు శ్రీ శబరిమాతాజీ ఆశ్రమము వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ అభివృద్ధి కోసం స్థానికుల అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి శ్రీ శబరిమాతాజీ కుప్తి (కే) ఆశ్రమానికి స్లాబ్ (స్లాబ్) వేయించడంతో పాటు నిర్మాణ కార్యక్రమంలో సహకరించినందుకు గ్రామస్తులు మరియు ఆశ్రమ కమిటీ సభ్యులు ఆడే గజేందర్‌కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ఆశ్రమాలు సమాజానికి ఆధ్యాత్మిక దారిదీపాలుగా నిలుస్తాయని, ఆశ్రమ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బాలయ్య మహారాజ్, దేవన్న మహారాజ్, మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్, శ్రీరామోజీ నారాయణ, షేక్ అలీ, శంకర్ నారాయణ,నాగిరెడ్డి, మురళి గౌడ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యండి సద్దాం, మౌలానా, దోకూరు భోజన్న, సిహెచ్ గంగాధర్, చిలకయ్య, (ఏటీఎం) వెంకటరమణ, బిక్కరకేష్, బి.నారాయణ,ఆశ్రమ భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 11వ వార్డులో సిసి రోడ్ల అభివృద్ధి పనులు

## పరిశీలించిన మాజీ మున్సిపల్ చైర్మన్ తాజా కౌన్సిలర్ సత్యం

**ఖానాపూర్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని 11వ వార్డులో గత మున్సిపల్ ఎన్నికలకు ముందు ప్రారంభించిన కోటి పైచిలుకు సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రస్తుత 11వవార్డు కౌన్సిలర్ రాజురా సత్యం జెకె నగర్ విద్యానగర్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు గతంలో కౌన్సిలర్ గా మాజీ మున్సిపల్ చైర్మన్ గా 11 వ వార్డుకు సిసి రోడ్లు, తాత్కాలికమట్టి రోడ్లతోపాటు మురికి కాలువలు నిర్మించామని అకాల వర్షాలకు జెకే నగర్ రాజీవ్ నగర్ లో నీరు నిలిచి ముంపు ప్రాంతంలో తయారైన దృశ్య ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు పరిస్థితులు వివరించి పట్టణంలోని అన్ని వార్డుల కన్నా ఎక్కువగా నిధులు ఇక్కడ కేటాయించుకొని ప్రస్తుతం సిసి రోడ్ల నిర్మాణాలు





వేగవంతంగా జరుగుతున్నాయని రాజురా సత్యం తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎ ఇ అధికారులు సిబ్బంది పదకొండవ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఉద్యమకారులు
- గొల్లపల్లి నాగరాజు, అంబు రాథోడ్,అనంతుల మధు కాట్రావత్ శ్రీను, యాదగిరి, నాగరాజు, తిరుపతయ్య, గోపాల్, దేవరాణి
- తెలంగాణ ఉద్యమకారులకు గుడ్న్యూస్ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు
- ఉద్యమకారుల విజయం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్



**సిర్పూర్(టి) నియోజకవర్గం ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి :** తెలంగాణ ఉద్యమకారి తోడేటి శంకర్ గౌడ్ ఒక ప్రకటనలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఉద్యమ కారులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని అన్నారు. ఉద్యమకారులైన గొల్లపల్లి నాగరాజు,అంబు రాథోడ్, అనంతుల మధు, కాట్రావత్ శీను,యాదగిరి నాగరాజు, తిరుపతయ్య, గోపాల్, దేవరాణి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని అన్నారు. ఉద్యమకారులైన, పిటిషనర్ల తరపున వాదనలు వినిపించిన హైకోర్టు న్యాయవాది జి కరుణాకర్ రెడ్డి వాదనలు విన్న అనంతరం అభయహస్తం (స్కీం) పథకం కింద దరఖాస్తు చేసుకున్న ఉద్యమకారులకు 8 వారాల్లో ఇండ్ల స్థలాలు,పెన్షన్లు ఇవ్వాలంటూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అదేవిధంగా ఫ్రీడమ్ ఫైటర్ శాఖకు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి ఈ సందర్భంగా ఉద్యమకారులు తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ... హైకోర్ట్ ఆదేశాలు తెలంగాణ ఉద్యమ కారుల విజయమని అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ప్రతి ఉద్యకారుడిని గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్య దర్శి తోడేటి శంకర్ గౌడ్,అనుముల కళావతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగు ఉద్యమ కారుడు వాసం పెల్లి ఆనంద్ బాబు మారుమూల మల్లన్న, ఖండే కుమార్ స్వామి, శనిగారపు శివకృష్ణ పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు



- పెండింగ్ కేసులపై వేగవంతమైన విచారణకు ఆదేశాలు
- సాంకేతిక ఆధారాలతో నేరాల నియంత్రణ
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 24, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే మహిళలు, ప్రజలు పోలీసులపై నమ్మకం, భరోసాతో నిర్భయంగా జీవించగలరని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జనవరి నెలవారీ నేరసమీక్ష సమావేశాన్ని మంగళవారం సిపి నిర్వహించారు. మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లకు చెందిన డీసీపీ, అడిషనల్ డీసీపీ (అడ్మిన్), ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు సమావేశంలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ వారీగా పెండింగ్ కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ల దాఖలుపై కమిషనర్ సమీక్షించారు. గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గతంలో జరిగిన లోపాలను గుర్తించి, భవిష్యత్తులో కేసుల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి, కన్విక్షన్ రేటు పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాత, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యు ఐ అండ్ పీటీ ) కేసులను ప్రత్యేక ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో బలమైన సాక్ష్యాలతో కోర్టులో వాదనలు నిలబెట్టి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**ప్రధాన సూచనలు :** ఎస్సి /ఎస్టి ప్రతి కేసులో ఉన్నతాధికారుల పర్యవేక్షణ తప్పనిసరి. సంఘటన స్థల పరిశీలన, సాక్ష్యాల సేకరణ, వీడియో రికార్డింగ్ చేయాలి. ఎస్సీ /ఎస్టి, పోక్సో కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందేలా చూడాలన్నారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి, వేగవంతమైన స్పందన చర్యలు తీసుకోవాలని, హత్య, హత్యాయత్నం తదితర గ్రేవ్ కేసుల్లో రౌడీషీటర్ల ప్రమేయం ఉంటే అరెస్టులు, చార్జ్‌షీట్లు పెండింగ్‌లో ఉండకూడదని, ప్రతి శనివారం కోర్ట్ కానిస్టేబుల్‌తో కోర్టు సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి బాధితులకు సకాలంలో సహాయం అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాపై ప్రత్యేక బృందాలతో కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర పెట్రోలింగ్, బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బంది తనిఖీలు చేయాలని, “అరైవ్--అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేసి, ప్రశ్నపత్రాలు--జవాబు పత్రాలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సిపి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్లకు ఆరోగ్య పథకం

**సీఎం రేవంత్ రెడ్డికి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కృతజ్ఞతలు**



**మంచిర్యాల, ఫిబ్రవరి 24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టినందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సంఘం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా సోమవారం మంచిర్యాలలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిన్న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి, మంత్రివర్గం ఉద్యోగ అనుకూల నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు చేయడం, కోటి రూపాయల బీమా సదుపాయం కల్పించడం, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లిస్తూ ప్రత్యేక డైరెక్టరేట్ మంజూరు చేయడం వంటి నిర్ణయాలు ఉద్యోగ వర్గానికి ఎంతో మేలు చేకూరుస్తాయని అన్నారు. దీర్ఘకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ అధిక వైద్య ఖర్చుల భారం మోస్తున్న ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఈ ఆరోగ్య పథకం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. ఈ కీలక నిర్ణయాల సాధనలో ప్రధాన పాత్ర పోషించిన టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు అండ్ ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. ముజీబ్ హుస్సేని లకు జిల్లా సంఘం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో 51 శాతం ఫిట్మెంట్‌తో 01, జులై, 2023 నుంచి అమలయ్యేలా పీఆర్సీ, పెండింగ్ డీఏల మంజూరు, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లుల బకాయిలు జమ వంటి అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, రాంకుమార్, తిరుపతి నరేందర్, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, రోశయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్తో పాటు మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్ కుమార్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పరిశీలనతోనే విద్యార్థులకు పూర్తి అవగాహన

- చెరువును పరిశీలించిన మస్కాపూర్ విద్యార్థులు



**ఖానాపూర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** క్షేత్రస్థాయిలో నేరుగా పరిశీలిస్తేనే విద్యార్థులకు అవగత మోతారని ఈ మేరకు ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ హైస్కూల్ విద్యార్థులకు చెరువును పరిశీలింప చేశారు. పాఠ్యపుస్తకాల్లో ఉన్న అంశాలను స్వయ పరిశీలనతో అవగాహన అలుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం 6వ తరగతి తెలుగు పాఠ్యాంశంలోని చెరువుఅనే పాఠంలోని అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు మస్కాపూర్ చెరువు చెంతకు నేరుగా వెళ్ళిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పుస్తకాల్లోని భావనలను విద్యార్థులు అర్థం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రాధాన్యతను వివరించే విధంగా చిత్రపటాలను వేసి చెరువు గురించి మాట్లాడారు. చెరువులతోనే భూగర్భ జలాలు పెరుగుతాయని, నీటిని పరిరక్షిస్తే పశు పక్షాదులకు రానున్న వేసవిలో దాహం తీరుతుందన్నారు. ప్లాస్టిక్ తదితర వ్యర్థాల నుండి చెరువును కాపాడుకోవాలని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు బోధించే ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, నామాల సురేష్, రాజేందర్ రెడ్డి, స్వప్న, బి. రవి కుమార్, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

- నూతన సర్పంచులకు జిల్లా కేంద్రంలో శిక్షణ శిబిరాలు



**ఖానాపూర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆయా గ్రామాల సర్పంచ్లకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శిక్షణ తరగతులు గత వారం నుంచి నిర్వహిస్తున్నారు ఇందులో ఖానాపూర్ కడం పెంబి దస్తురాబాద్ మండల చెందిన సర్పంచులను పిలిపించి స్థానిక దుర్గాబాయి మహిళా ప్రాంగణం చించోలు బి ప్రాంతంలో కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ శ్రీనివాస్ నిర్వహించారు సర్పంచులుగా ఎన్నికైన వ్యక్తులు గ్రామంలో ప్రథమ పౌరునిగా ప్రతి బాధ్యతను బుజ స్కందాలపై వేసుకొని ప్రజా సమస్యల పట్ల స్పందించాలని తెలిపారు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులతో పాటు పారిశుద్ధ సిబ్బంది తో పనులు చేపించుకునే విధానాలను ముఖ్యంగా రోడ్లు మురికి కాలువలు పరిశుభ్రత పట్ల పూర్తిస్థాయిలో సిబ్బందిని వినియోగించుకొని పనులు చేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్త సర్పంచ్ ల తో పాటు ఎంపి ఓ చిక్యాల రత్నాకర్ రావు ఆయా మండలాల ప్రత్యేక అధికారులుపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఖానాపూర్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ లను,ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద బి ఆర్ ఎస్, నాయకులు కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికారు. బోథ్ నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జై కేటీఆర్ అంటూ నినాదాలు చేస్తూ, ర్యాలీగా నేరడిగొండలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసానికి చేరుకున్నారు. అనంతరం తేనేటి విందులో పాల్గొని పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి ముచ్చటించారు. అనంతరం అదిలాబాద్‌కి బయలుదేరారు. ఇందులో నేరడిగొండ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నేరడిగొండ బిఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, సర్పంచ్ ఎలేటి నీలిమ రవీందర్ రెడ్డి, ఇచ్చోడ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, సబ్లె సంతోష్, గడ్డం భీమ్ రెడ్డి, వొర్స. చంద్రశేఖర్, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, కమలాకర్ రెడ్డి, ఆడెపు శ్రీకాంత్ సర్పంచ్, జాదవ్ మహేందర్, సర్పంచ్, వినేష్, పలు గ్రామాల ప్రజలు నాయకులు సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంలో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర కీలకం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): రాబోయే రోజుల్లో ప్రజల భూ సమస్యల పరిష్కారంలో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. నూతనంగా లైసెన్స్ పొందిన సర్వేయర్లు నిష్పాక్షికంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. మంగళవారం జిల్లా సర్వే శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన నూతన లైసెన్స్డ్ సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్తో కలిసి సర్వేయర్లకు లైసెన్సులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సర్వే వ్యవహారాల్లో లైసెన్స్డ్ సర్వేయర్ల బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. ప్రజల భూ వివాదాల పరిష్కారంలో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పనిచేయాలని ఆదేశించారు. భూ సర్వే ప్రక్రియల్లో ఎటువంటి అక్రమాలు, నిర్లక్ష్యాలకు తావులేదని, అలాంటి



ఘటనలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో సర్వేయర్లకు అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులను సూచించారు. సర్వేయర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడి శ్రీనివాస్, ఇతర సర్వే శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "ఒత్తిడికి లోనుకాకండి"-"ధైర్యంగా పరీక్షలు రాయండి":జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఈరోజు నుండి నిర్వహించబడుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా,ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.పరీక్షా కేంద్రాలకు గంట ముందు హాజరు



కావాలని,హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు.పరీక్షా నియమాలను కచ్చితంగా పాటించాలని,మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలకు తీసుకురావద్దని సూచించారు.మాల్ ప్రాక్టీస్ పద్ధతులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.సరైన పౌష్టిక ఆహారం తీసుకొని,తగిన విశ్రాంతితో పరీక్షలకు హాజరుకావాలన్నారు.పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదివిన ప్రతి విద్యార్థి విజయం సాధిస్తాడని విశ్వాసం వ్యక్తం చేస్తూ, పరీక్షలకు హాజరయ్యే వారందరికీ జిల్లా కలెక్టర్ సంతోష్ శుభాకాంక్షలు తెలిపారు.

## మైనర్‌పై అత్యాచారం

### - నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): మైనర్ మానసిక వికలాంగురాలిపై అత్యాచారం చేసిన నిందితుడికి వనపర్తి జిల్లా ప్రధాన న్యాయస్థానం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., తెలిపారు. వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీర్యాతాండ, అప్పాయిపల్లి గ్రామానికి చెందిన బాలికపై అదే ప్రాంతానికి చెందిన లావుద్య అక్షయ్ 2024 అక్టోబర్ 24 తేదీన అత్యాచారానికి పాల్పడ్డాడు. ఫోన్‌లో బొమ్మలు చూపిస్తానని నమ్మించి ఇంటి సమీపానికి పిలిపించి దారుణానికి ఒడిగట్టినట్లు దర్యాప్తులో తేలింది. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితుడిపై నేరం రుజువైందని నిర్ధారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఏ అన్యాయం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు:జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు

గద్వాల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా పరిధిలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎం ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని మొత్తం 14 పరీక్ష కేంద్రాల్లో తేది 25-02-2026 నుండి 16-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి.ఈ పరీక్షలకు మొత్తం 8,471 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు.పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు,నిషేధిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరగడం నిషేధం,పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు.విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని, కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రశ్నాపత్రాల రవాణా,భద్రత కోసం ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా,పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.



## 13 పతకాలతో సత్తా చాటిన మహబూబ్‌నగర్ పోలీసులు

### - రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్‌లో మెరిసిన జిల్లా బృందం - జాతీయ స్థాయిలో రాణించాలి : ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్లో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు



క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 13 పతకాలు సాధించారు. ఇందులో 2 గోల్డ్, 3 రజతం, 8 కాంస్యం పతకాలు ఉండడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి సంతోషం వ్యక్తం చేశారు.
సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో జిల్లా పోలీసు సిబ్బంది ప్రతిభ ప్రదర్శించి జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు, ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మరింత రాణించాలని, ఓటమి చెందిన వారు నిరుత్సాహపడకుండా తమ లోపాలను సరిదిద్దుకొని మరింత కృషితో ముందుకు సాగాలని సూచించారు. జిల్లాకు కీర్తి తీసుకువచ్చిన ప్రతి క్రీడాకారునికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.
పతక విజేతలు :
మహిళల ఆర్మ్స్ రెజ్లింగ్ & వెయిట్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ – అడ్డకల్ పీఎస్ మహిళా పీసీ 2405 రాధిక బ్యాడ్మింటన్ 55+ ఏజ్ గ్రూప్ సింగిల్స్ & డబుల్స్ – టూ టౌన్ పీఎస్ హెడ్ కానిస్టేబుల్ 1532 శేఖర్ బ్యాడ్మింటన్ 55+ డబుల్స్ – ఏఆర్ హెచ్‌సీ 2128 పురేందర్ బాడీ బిల్డింగ్ 90+లో సిల్వర్ & లాన్ టెన్నిస్‌లో బ్రోంజ్ – ఏఆర్ హెచ్‌సీ 373 ఇమ్రాన్ స్విమ్మింగ్ 200 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో సిల్వర్, 200 మీటర్ల ఇండివిడ్యువల్ & 100 మీటర్ల బటర్‌ఫ్లైలో బ్రోంజ్ – ఏఆర్‌పీసీ 2758 బిక్షం స్విమ్మింగ్ బ్రెస్ట్ స్ట్రోక్‌లో బ్రోంజ్ – ఏఆర్‌పీసీ 525 నర్సింహారెడ్డి
బాక్సింగ్‌లో బ్రోంజ్ – ఏఆర్‌పీసీ 2908 రఘునాయక్ టీమ్ ఈవెంట్‌లో బ్రోంజ్ – పీసీ 93 విష్ణువర్ధన్ రెడ్డి, భూత్పూర్ పీఎస్. జిల్లా పోలీస్ సిబ్బంది క్రీడల్లో చురుకుగా పాల్గొని శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి సి ఆర్ బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లతో ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణపై సమగ్ర సూచనలు ఇచ్చారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి పాల్గొన్నారు. జిల్లాలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు తదితర శాఖల సమన్వయంతో అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరుగనున్న నేపథ్యంలో, మాస్ కాపీయింగ్, చీటింగ్, మాల్‌ప్రాక్టీస్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని చీఫ్ సెక్రటరీ స్పష్టం చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో డబుల్ డెస్క్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, గాలి, వెలుతురు సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో ఆశా వర్కర్ల ద్వారా హెల్త్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

మాస్ కాపీయింగ్, పేపర్ చిట్స్ ద్వారా చీటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,



పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని స్పష్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఉంచాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి బి.ఎన్.ఎస్ సెక్షన్ 163, సి.ఆర్.పి.సి సెక్షన్ 144 అమలు చేయాలని ఆదేశించారు.
ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పోలీస్ పహారాలో కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని తెలిపారు. ప్రశ్నాపత్రాల కవర్లను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే సీసీటీవీ నిఘాలో తెరవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు.

విద్యార్థులు పరీక్షకు గరిష్టంగా 5 నిమిషాల ఆలస్యంతో వచ్చినా అనుమతించాలని, ప్రతి కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి పుస్తకాలు, బ్యాగులు భద్రపరిచేలా చూడాలని సూచించారు. హాల్ టికెట్ మరియు అవసరమైన స్టేషనరీతో మాత్రమే ప్రవేశం కల్పించాలని, హాల్ టికెట్లను వెబ్‌సైట్ లేదా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్
మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కౌసర్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి - పర్సన్ ఇన్‌చార్జ్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అభివృద్ధి ప్రణాళిక



లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మహబూబ్‌నగర్ పర్సన్ ఇన్‌చార్జ్ విజయేందిర బోయి పేర్కొన్నారు. మంగళవారం డీసీసీబీ మహబూబ్‌నగర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన డీఎల్ఎంఆర్‌సీ సమావేశానికి ఆయన హాజరై కమిటీ సభ్యులతో కలిసి బ్యాంక్ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లోని ముఖ్య అజెండా అంశాలను సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు ను బ్యాంకుతో మరింత అనుసంధానం చేయాలని సూచించారు. బ్యాంక్ డీపీపీ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని తెలిపారు. అలాగే అసమతుల్యతలను తగ్గించేందుకు పీఏసీఎస్ బ్యాంకులు, జిల్లా సహకార అధికారి పరస్పర సమన్వయంతో నెలవారీ సమీక్షలు నిర్వహిస్తూ పనిచేయాలని ఆదేశించారు.
ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించి, బ్యాంకును సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించాలని సూచించారు.
ఈ సమావేశంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. రవికాంత్ రెడ్డి, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్, డీసీసీబీ నోడల్ ఆఫీసర్ ఎం. నిర్మల దేవి (డీజీఎం, టీజీసీఏబీ), డీడీఎం, పి. మనోహర్ రెడ్డి, బ్యాంక్ సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు:కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి) :జిల్లాలో బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. మంగళవారం



ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,2026 జనవరి 1 నుంచి 31 వరకు ప్రభుత్వం చేపట్టిన “ఆపరేషన్ స్మైల్-12” కార్యక్రమం కింద జిల్లాలో 77 మంది బాల కార్మికులను గుర్తించి రక్షించినట్లు తెలిపారు.2019 నుంచి 2025 వరకు మొత్తం 2,323 మంది పిల్లలను రక్షించి,వారికి పునరావాసం,విద్యా అవకాశాలు,ఇతర అవసరాలు కల్పించినట్లు వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మిక వ్యవస్థ లేదా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే డయల్ 100,1098 లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మిషన్ వాత్సల్య పథకం కింద 2020 నుంచి 2025 వరకు 217 మంది అనాథలు,కోవిడ్/సెమీ అనాథలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు మొత్తం రూ.1,47,68,000 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి బాధితులకు పరిహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెల 10 రోజులకుపైగా విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకపోతే సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే సీడీపీఓలకు సమాచారం అందించాలని సూచించారు. ఆ వివరాలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పరిశీలించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనాథ పిల్లలకు ఆధార్ కార్డులు,జనన సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,అధికారులు సమన్వయంతో పనిచేస్తే బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థలను పూర్తిగా నిర్మూలించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,అదనపు ఎస్పీ శంకర్,జిల్లా శిశు సంక్షేమ అధికారి సునంద,డీఈఓ విజయలక్ష్మి ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు,డీసీపీఓ నరసింహులు, ఎన్‌జీఓ ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం - ఉపాధ్యాయులకు ఒకరోజు సైన్స్ సెమినార్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ మరియు పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల భౌతికశాస్త్ర, జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు సైన్స్ సెమినార్‌ను మహబూబ్‌నగర్‌లోని ఏ ఎస్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య వక్తలుగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ కు చెందిన సుబ్బారావు, మల్లికార్జున్, పాలమూరు యూనివర్సిటీ



ప్రొఫెసర్ రాజశేఖర్ పాల్గొని శాస్త్రీయ అవగాహన, ఆధునిక బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేశారు.
అదేవిధంగా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఈఓ ప్రవీణ్ కుమార్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాసు, సిఎంఓ సుధాకర్ రెడ్డి, డీఎస్ఓ షంషీర్, కౌకుంట్ల మండల విద్యాధికారి మంజులత, పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరం అధ్యక్షులు పద్మావతి, ప్రధాన కార్యదర్శి రాములు, ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు ఆనంద్, బయోలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు నర్సింలు గౌడ్, శరత్ కృష్ణ, సాయిబాబా, శ్రీహరి, రేవతి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.
జిల్లాలోని అన్ని పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి) రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన ‘Arrive Alive’ 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ మరియు పోలీస్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS గారు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా డ్రైవర్లకు కలర్ బ్లైండ్, వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అని అలాంటి వారికి చికిత్స ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ ముఖ్యంగా డ్రైవర్లకు సమస్యలు లేకుండా కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసర



మని తెలిపారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ డ్రైవర్‌కు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడమే కాకుండా, తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడతాయని ఎస్పీ వివరించారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫ్యూసీ, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 70 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ DAR ఎండి రియాజ్ హూల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, CI శివ శంకర్, RI లు నరసింహ, విజయ్ భాస్కర్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ లు సునీల్,మల్లికా, సాయి ఆదిత్య, కనిగిరి శేఖర్ టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, RSI లు శ్వేత, శిరీష, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మల్దకల్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో నేటి నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఎస్ నర్సింహులు, డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు.నేటి నుండి ఫస్ట్ ఇయర్ 159 విద్యార్థులు,రేపు






నుండి సెకండ్ ఇయర్ 65 విద్యార్థులు పరీక్ష రాస్తునట్లు తెలిపారు.విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు పరీక్ష కేంద్రనికి చేరుకుని ప్రశాంతంగా రాయాలన్నారు. ఎలాంటి అవంచినీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రం ఏరియా లో 144 సెక్షన్ ఉన్నట్లు తెలిపారు.విద్యార్థులు సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు అన్నారు.విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా ఉండడానికి టెలీ మానస్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.ఇప్పటికే విద్యార్థులు అందరూ హాల్ టికెట్స్ తీసుకున్నందున సకాలానికి చేరుకోవాలన్నారు.

# నిజాయితీ జర్నలిజానికి నాంది ప్రజాజ్యోతి

– పాఠకుల అభిమానంతో ప్రజా జ్యోతి డైరీ ఆవిష్కరణ





**ఏటూరునాగారం, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** నిజాయితీ జర్నలిజానికి నాంది ప్రజా జ్యోతి దిన పత్రిక పాఠకుల అభిమానంతో ప్రజా జ్యోతి డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో "ప్రజాజ్యోతి" డైరీ, క్యాలెండర్‌ను ఏటూర్ నాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా (ఐఏఎస్) ఎఎస్‌పి మనన్ బట్(ఐపీఎస్) వారి చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా.ఐఏఎస్ మనన్ భట్ ఐపిఎస్ లు మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలకు సరైన సమాచారం చేరవేయడంలో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఎఎస్‌పి మనన్ భట్ ఐపిఎస్ మాట్లాడుతూ, ప్రజలతో పోలీసుల మధ్య సాన్నిహిత్యం పెరగడంలో మీడియా వంతు విశేషమని తెలిపారు. బాధ్యతాయుతమైన వార్తా ప్రచురణ ప్రజాస్వామ్య బలోపేతం కి దోహదం చేస్తుందని చెప్పారు. ప్రెస్ క్లబ్ ప్రతినిధులు అఫ్జల్. అలువాల శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజా జ్యోతి" 19 సంవత్సరాలుగా ప్రజల మద్దతుతో ముందుకు సాగుతోందని, స్థానిక సమస్యలను నిర్మొహమాటంగా ప్రస్తావిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏటూర్ నాగారం సి ఐ.అనుముల శ్రీనివాస్. ప్రెస్ క్లబ్ నాయకులు నూక ప్రభాకర్ చింతల పల్లి వెంకటేశ్వర్లు. ఠాగూర్.ప్రజా జ్యోతి పాత్రికేయుడు గంపల శివకుమార్. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లెడ గ్రామంలో మంచి నీటి ట్యాంక్ శుభ్రత కార్యక్రమం



**పర్వతగిరి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో గ్రామస్తులకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో సర్పంచ్ తక్కలపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నీటి ట్యాంక్ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.నీటి ట్యాంక్‌లో బ్లీచింగ్ పౌడర్ వేసి పూర్తిస్థాయిలో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లా డుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, అందుకే త్రాగునీటి వనరుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శుభ్రత కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

– స్వీట్లు పంపిణీ చేసిన మండల యూత్ నాయకులు



**పలిమేల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐటి మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకల సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కేక్ కటింగ్ చేసి స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీనుబాబు సేవలను కొనియాడారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి నాయకత్వాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకట స్వామి, మాజీ ఎంపీటీసీ రాజలింగు, జనగామ లక్ష్మయ్య, మందుల తిరుపతి, బాడిష సారయ్య, ఎర్రవెల్లి వసంతరావు, చెన్నూరి వెంకటస్వామి, కమల శ్రీనివాస్, బండారి మధు, వేములవాడ మహేష్, బౌత్ రామచంద్రం, యూత్ నాయకులు మోతే ఉమేష్, కలుగూరి రాజకుమార్ మరియు తదితరులు పాల్గొనారు.

# మహిళా సాధికారత, సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలి





**ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం**

**ఆత్మకూరు, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** మహిళా సాధికారత, సంక్షేమంమే లక్ష్యంగా పని చేయాలని ఆత్మకూరు ఏపీఎమ్ సుజాత అన్నారు. మంగళవారం ఆత్మకూరు ఎంపీడీఓ ఆఫీస్ మీటింగ్ హాల్‌లో సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ మండలస్థాయిలో నిర్వహించిన మహిళా సాధికారత, సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మహిళా సమస్యల కోసం ఎన్నో చట్టాలు, వ్యవస్థలు ఉన్నాయి అని, మహిళలు తమ పరిస్థితిని అర్థం చేసుకొని, వాటిని ఉపయోగించుకొని తమ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని అన్నారు. మహిళలకు ఆర్థిక ఋణం అందించి వారి జీవితా లను సుస్థిర పర్చే విధంగా చేయడం, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నామని అన్నారు. మహిళల అభివృద్ధి కి హక్కులు, సంక్షేమానికి అందరూ కలసి పనిచేయాలని అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం నుండి కౌన్సిలర్ స్వర్ణలత మాట్లాడుతూ.. మహిళా సాధికారత కుటుంబం నుండే ప్రారంభం కావాలని, నిర్ణయ ??అధికారం, పిల్లలకు సమాన హక్కులు కల్పించినప్పుడే సాధ్యమని అన్నారు. సర్వోదయ సంస్థ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ.. మహిళా హక్కులకోసం, అభివృద్ధి కోసం వివిధ వ్యవస్థలు పనిచేస్తున్నాయి అని, గ్రామస్తాయిలో మహిళల అవసరాలను, ఇబ్బందులను గుర్తించి సరైన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జూహేద్, సైబర్ క్రైమ్ కౌన్సిలర్ క్రాంతి, విమెన్ పీసీ స్వాతి, వేణు డిఆర్ డి ఏ, సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, భారతి, బిఎల్ఓ సాజిదా, గ్రామాలలోని మహిళలు, సర్వో దయ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్ పాల్గొన్నారు.

# సోలార్‌తో పర్యావరణానికి ముప్పు కలుగదు

– టీజీఎన్పీడీసీఎల్ సిఎండి కె వరుణ్ రెడ్డి – మోడల్ సోలార్ గ్రామస్తులకు అవగాహన సదస్సు





**ఆత్మకూరు, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** సోలార్‌తో పర్యావరణానికి ముప్పు కలుగదని టీజీఎన్పీడీసీఎల్ సిఎండి కె వరుణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మోడల్ సోలార్ గ్రామం ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన టీజీఎన్పీడీసీఎల్ సిఎండి కె వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు గ్రామం హనుమకొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం జరిగిందనీ, దీనిలో భాగంగా 761 గృహ సముదాయాలకు 2కిలో వాట్ చొప్పున, 468 వ్యవసాయ కనెక్షన్లకి 7.5 కిలో వాట్ చొప్పున, టీజీ రెడ్కో వారి సహకారంతో సుమారు 48 కోట్ల రూపాయలతో 100 శాతం సబ్సిడీతో పూర్తి ఉచితంగా సోలార్ ప్యానెల్‌లు అందించడం జరుగుతుందని తెలియజేశారు. దీనికి గ్రామ ప్రజలందరి సహకారం అవసరమని తెలియజేస్తూ కొన్నిచోట్ల నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు మరియు విద్యుత్ లైన్ల ఏర్పాటు కూడా జరుగుతుందని దానికి కూడా గ్రామ ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది. అదే విధంగా ఈ సోలార్ ప్యానెల్ ల వల్ల పర్యావరణ ఎటువంటి హాని జరగకుండా విద్యుత్ ఉత్పత్తి జరగడంతో పాటు, మీరు ఉత్పత్తి చేసిన కరెంట్‌కి కూడా డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఈ యొక్క సదా అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సూపరెండెంట్ ఇంజనీర్ మధుసూదన్, సిఎండి ఆఫీసు డీఈ టెక్నికల్ భాస్కరాచారి, హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్, పరకాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దేవేందర్ మరియు రెడ్కో జిఎం మహేందర్ రెడ్డి, ఆత్మకూరు ఏఈ టి.వెంకటేశ్వర్లు, దామెర, పరకాల ఏఈలు రమేష్, రాజు సబ్ ఇంజనీర్లు చొక్కారావు, రాహుల్, విద్యుత్ సిబ్బంది దామోదర్,రవి రాజేందర్, సంపత్, వరుణ్, రాజు, కిరణ్ మరియు గ్రామ ఉపసర్పంచ్ భాషబోయిన పైడి, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాణం అమూల్యం... నియమాలు పాటిస్తేనే

# సురక్షిత ప్రయాణం సాధ్యం

– రోడ్డు భద్రతపై అవగాహన – హెల్మెట్ల పంపిణి





**ఆత్మకూరు, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** "ప్రాణం అమూల్య మైనదని రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం సాధ్యం" అని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహనా సదస్సు, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, మణీషా నెహ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు సభను ఉద్దేశించి మాట్లాడి.. రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా నియమాలు, హెల్మెట్ ధరించే అవసరం మరియు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ఐదుగురు ప్రజలకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించేందుకు ఆత్మకూరు పోచమ్మ ఆలయం నుండి గూడెప్పాడ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని అధికారులు సూచించారు. హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంపై వాహనదారులకు సూచనలు అందించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. వేగ పరిమితి పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా వాహనం నడపడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్, ఎస్ఐ తిరుపతి, ఎస్ఐ సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అన్మాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

– సీఎండీకి వినతి పత్రం



**ఆత్మకూరు, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** అన్మాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఎండీ వరుణ్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. మంగళవారం సోలార్ మోడల్ గ్రామం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథిగా సీఎండీ విచ్చేసిన సందర్భంగా అన్మాన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. సమావేశం అనంతరం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆన్మాన్ కార్మికుల వివిధ సమస్యలపై, వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన సిఎండి మాట్లాడుతూ.. అన్మాన్ కార్మికులు క్షేత్రస్థాయిలో చాలా కష్టపడుతున్న మాట వాస్తవమే, మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ మధుసూదన్, డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్, పరకాల అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ దేవేందర్, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ ఉద్యోగులు దామోదర్, రవి, రాజేందర్, సంపత్ అన్మాన్ కార్మికులు రాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భద్రత నియమాలు పాటించాలి

• దామెర పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**దామెర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరు భద్రత నియమాలు పాటించాలని దామెర ఎస్సై అశోక్ సూచించారు. మంగళవారం దామెర పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా- ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో రవాణా నియమాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఐపిఎస్ మరియు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు వారం రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు దామెర పోలీసు వారు దామెర మండల కేంద్రంలో హెల్మెట్ ప్రాముఖ్యత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దామెర ఎస్.ఐ. కొంక అశోక్ హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి, ధరించకపోతే కలిగే నష్టాల గురించి తెలిపి వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని లేనిచో మోటార్ వాహనాల చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుం టామని తెలిపినారు. వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలందరూ అర్రైవ్ అలైవ్ – 2026 కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతా-ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపినారు.

# డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

• కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన జర్నలిస్టు నాయకులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డెస్క్ జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్టలతో పాటు అన్ని విభాగాల్లో అక్రిడిటేషన్ కార్డులు తగ్గింపు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆందోళనలు పిలుపునిచ్చాయి.అందులో భాగంగానే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో డెస్క్ జర్నలిస్ట్ లతో పాటుగా మిగతా యూనియన్‌ల నాయకులు పాల్గొని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం డెస్క్ జర్నలిస్టులకు గతంలో వలే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, బిఆర్ లెనిన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, డెస్క్ జర్నలిస్టులు శంకేషి శంకర్ రావు, సిహెచ్ సోమనర్సయ్య, వర్దెల్లి లింగయ్య, అల్లం రాజేష్ వర్మ, నాయకులు కోరుకొప్పుల నరేందర్,బోల్ల అమర్, బొడిగె శ్రీనువాస్,సంపత్ రావు, కిరణ్ రెడ్డి,పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఎం.సుధాకర్, శ్రీకాంత్, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హెల్త్ సిటీపై సీఎం నిర్లక్ష్యం-హరీష్ రావు







**హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి) :**
వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీపై ఉన్న శ్రద్ధ పేదలకు ప్రాణం పోసే వరంగల్ 'హెల్త్ సిటీ'పై లేదని ఆయన విమర్శిం చారు. వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మంగళవారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆసుపత్రి పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 24 అంత స్తుల వరకు నిర్మాణం పూర్తయిన ఈ ప్రాజెక్టు 2024 దసరాకే ప్రారంభం కావాల్సి ఉండగా, కాంగ్రెస్ పాలనలో ఆలస్యం జరుగుతోందన్నారు. 2000 పడకల ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు. పూర్తిస్థాయి సేవలకన్నా కేవలం ఓపీ సేవలతో ప్రారంభిస్తామని చెప్పడం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని బస్తీ దవాఖానాగా మార్చడమేనని వ్యాఖ్యానించారు. ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారిందని, బీఆర్ఎస్ పాలనలో ఉచిత గుండె శస్త్రచికిత్సలు జరిగిన ఆసుపత్రి ఇప్పుడు మౌలిక వసతుల కొరతతో నిలిచిపోయిందన్నారు. ఆరోగ్య శాఖపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దేవాదుల ప్రాజెక్టు పనులపైనా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని హరీష్ రావు విమర్శిం చారు. మోటర్లు పూర్తిస్థాయిలో నడపక రైతులకు నీరందించడం లేదని ఆరో పించారు. సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభించకపోతే బీఆర్ఎస్ పక్షాన అక్కడే నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు.ఈ పర్యటనలో మాజీ మం త్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్‌లోని బీసీ కులాలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న బీసీ సంఘం నాయకులు నాగవెల్లి మధు



**వేములపల్లి,ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):-** నాగర్ కర్నూల్ లోని కొమ్మెర మల్లన్న జాతర సందర్భంగ బిసి కులాలపై (చాకలి)అగ్రకులాలకు చెందినటువంటి రెడ్డి కులస్తుల దాడిని వేములపల్లి బీసీ సంఘం నాయకులు నాగవెల్లి మధు తీవ్రంగా ఖండించారు.నాగరికత నేర్చుకున్న ఈ సమాజంలో ఇంకా కులాల పేరుతో దాడులు చేయడం హేమమైన చర్య అని అన్నారు. జాతర సందర్భంగ చాకలి కులానికి చెందిన కుటుంబం దేవుని దర్శనానికి వెళ్లిన సందర్భంగా అక్కడే ఉన్న కొంతమంది అగ్రకులానికి చెందిన కొందరు వారిని దర్శనానికి డబ్బులు కట్టాలి అని అడగడంతో ఎవరిని అడగని డబ్బులు మమ్ములనే ఎందుకు అడుగుతున్నారు అని అనడంతో అగ్రకులాలకు చెందిన మమ్ములనే ప్రశ్నినిస్తావా అని వారి కుటుంబాన్ని దారుణంగా కొట్టడం అవివేకని నిదర్శనం అని అన్నారు. ఆ కుటుంబం పై దాడి చేసే క్రమంలో అందులోని ఒక రేడునెలల బాలింత దాడి ఆపమని రెండు నెలల పసికందును చూపియగ అగ్రకులంలోని ఒకరు ఆ పసికందుని అమానుషంగా కాలితో తన్నడంతో చనిపోవడం జరిగిందని బాధితులు చెప్పడంతో ప్రతి వక్కరి హృదయాలు చలించి పోయాయాని అన్నారు. ఈ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని అలాగే దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మామ ఆశయాలకు మేనల్లుడి నిలువెత్తు నివాళి

– పేద విద్యార్థులకు ఫ్యాడ్లు పంపిణీ చేసిన గుడిపాటి సైదులు



**తుంగతుర్తి, ఫిబ్రవరి 24,(ప్రజా జ్యోతి):** తన మేనమామ ధర్మారపు ఉప్పలయ్య జ్ఞాపకార్థం ఆయన సేవా భావాన్ని కొనసాగిస్తూ, ఆయన మేనల్లుడు తుంగతుర్తి సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్కేల్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చదువుకు అనుకూల వాతావరణం కల్పించాలని,విద్యార్థులకు తోడ్పాటు అందించాలని తన మేనమామ ఉప్పలయ్య కలగన్న ఆశయాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తన మామ చూపిన మార్గమే మా కుటుంబానికి ఆదర్శమని అని ఆయన తెలిపారు. విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్వాల ప్రవీణ్ కుమార్, మందడి కవిత, ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, గుజ్జ భాస్కర్, సహదేవ్, రాజు, కొండ పరశురాం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యలక్ష్మీ కమిటీ ఏర్పాటు

– సర్పంచ్ ఆధ్వర్యంలో 11 మంది సభ్యుల ఎంపిక







**గుండాల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** గుండాల మండలంలో ఆరోగ్య లక్ష్మి పథకం సమర్థవంతమైన అమలుకు సర్పంచ్ ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఈ కమిటీ కీలకంగా పనిచేయనుంది.ఈ కమిటీలో మొత్తం 11 మంది సభ్యులతో కమిటీని రూపొందించారు. సర్పంచ్ చైర్‌పర్సన్‌గా, అంగన్వాడీ టీచర్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. మిగతా తొమ్మిది మంది సభ్యులుగా గ్రామానికి చెందిన ప్రతినిధులను ఎంపిక చేశారు. ప్రతి నెల 5వ తేదీ లోపు కమిటీ సమావేశం నిర్వహించి, పథకం అమలుపై సమీక్ష చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హైస్కూల్ ఉపాధ్యాయులు జి.బాలరాజు,భాగ్యలక్ష్మి, వీఓ ఎస్.బాలకృష్ణ, చంద్రకళ,మానస,ఎం.డి. ఫైమీద్,రేణుక,వెన్నెల, ఆశా వర్కర్ సుజాత, కళమ్మ, అంగన్వాడీ టీచర్లు కె.సునీత, పి.లక్ష్మి,వి.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందుతున్న సేవలు సమర్థవంతంగా అమలవుతూ, లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. గ్రామ ప్రజలు కూడా కమిటీకి సహకరించాలని కోరారు.

## కులోన్మాద వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బీజేవైఎం డిమాండ్

**నాంపల్లి, ఫిబ్రవరి,24(ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మూడు రోజుల కిందట రజక కుటుంబం పై జరిగిన దాడిని బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ తీవ్రంగా ఖండించారు. గుడిలోకి టికెట్ లేకుండా వెళ్లారని నెపంతో సర్పంచ్, నాయకులు దాడికి పాల్పడి రెండు నెలల పసిపాపను కాలుతో తన్ని చంపడం మహా పాపం అన్నారు.నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి భద్రత కల్పించి, నష్ట పరిహారం, వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ నీ కోరారు.



### బీఎన్ తిమ్మాపురం నిర్వాసితుల ఆధ్వర్యంలో

## బస్వపూర్ రిజర్వాయర్ కట్ట పనులు నిలిపివేత



**భువనగిరి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)** బిఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మరియు భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో బస్వపూర్ రిజర్వాయర్ పనులు అడ్డుకొని నిలిపివేయడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో బస్వాపురం, రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న బి ఎన్ తిమ్మాపురం నిర్వాసితులము పత్రిక మరియు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు తెలియజేయునది ఏమనగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు,మన తెలంగాణ ప్రాంతంలో నీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి కాంగ్రెస్,పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 2007 సంవత్సరంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభిం చారు.అందులో భాగంగా 16వ ప్యాకేజీ కింద బస్వాపురం రిజర్వాయర్ ను 0.8 టిఎంసి గా నిర్మించాలని ప్రతిపాదించి ప్రారంభించారు.తదనంతరం 2012, లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో అప్పటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు,భవిష్యత్తు తరాల కోసం ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు పెంచి కాళేశ్వరం ప్రాజెక్టుగా పేరు,మార్చి 16వ ప్యాకేజీ కింద ఉన్న బస్వాపురం రిజర్వాయర్ ను 11 టిఎంసిలకు పెంచి పనులు ప్రారంభించారు.ప్రాజెక్టు పనులు ప్రారంభమై సుమారు 18 సంవత్సరాలు అవుతు న్నది బస్వాపురం రిజర్వాయర్ లో బి ఎన్ తిమ్మాపురం గ్రామ పంట పొలాలు మరియు మా ఇండ్లు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయని మా గ్రామస్తులందరం తీవ్ర మనోవేదనతో 18 సంవత్స రాలుగా మాకు రావాల్సిన నష్టపరిహారాల కోసం పోరాడుతున్నాం. ఈ పోరాటం చేసే సమయంలో మా గ్రామ నిర్వాసితులు తీవ్ర మనోవేద నకు గురై కొందరు గుండెపోటుతో మరణించారు. కొందరు యువకులు నష్ట పరిహారం రావడంలేదని పెళ్లిళ్లు,,కావడంలేదని కొందరు యువకులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఈ రిజర్వాయర్ లో మా గ్రామ భూములు సుమారుగా,1862 ఎకరాలు మా తాత ముత్తాతల నాటి నుండి మేము నిర్మించుకున్న మా స్థిర నివాసాలు ఇండ్లు సైతం కోల్పోతున్నాము.మాకు జీవనోపాధి కల్పించే కులవృత్తులపై ఆధారపడి జీవేంచే వివిధ రకాల కుల వృతులను సైతం కోల్పోతున్నాం.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి రానటువంటి అర్హులైన యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలి.జీవనోపాధి కోసం వలవెళ్లిన వలస కార్మికులకు ప్యాజేజి ఇవ్వాలి. ఈ రిజర్వాయర్ వల్ల కొన్ని వందల గ్రామాలు బాగుపడడమే కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుంది.ముంపునకు గురవుతున్న ఈ ఒక్క గ్రామానికి నష్టపరిహారాలు చెల్లించడంలో ప్రభుత్వాలు ఎందుకు విఫలం అవుతున్నాయో అర్థం కావడం లేదని ఈ ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న మా బి ఎన్ తిమ్మాపురం గ్రామానికి రావాల్సిన నష్టపరిహారాలు చెల్లించాలని గత 18 సంవత్సరాలుగా పోరాడుతున్న రావాల్సిన నష్టపరిహారాలు పూర్తిగా రాలేదు మా గ్రామానికి సంబంధించిన ఇండ్ల నష్ట పరిహారం మరియు మా గ్రామ రైతులకు సంబంధించిన పట్టా మరియు కబ్జా భూముల నష్టపరిహారం ఇంకా చెల్లించలేదు.గత ప్రభుత్వం కొంతమేరకు నష్ట పరిహారం చెల్లించిన, పూర్తి స్థాయిలో రాలేదు.కావున మా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మన ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులు ఎంపీలు,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు,వివిధ రకాల ప్రజాప్రతినిధులు మా బిఎన్ తిమ్మాపురం గ్రామం పై దయ చూపించి మాకు రావాల్సిన పూర్తి నష్టపరిహారాలకు సంబంధించిన అన్ని విషయాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ దృష్టికి తీసుకువెళ్లి మాకు రావాల్సిన ఇండ్ల నష్టపరిహారం మరియు భూముల నష్టపరిహారాలన్ని ఇప్పించే విధంగా కృషిచేసి మాకు కేటాయించిన పునరావాస గ్రామంని అన్ని రకాల మౌలిక వసతులతో అన్ని హంగులతో అభివృద్ధి చేయించగలరని మా బిఎన్ తిమ్మాపురం నిర్వాసితులందరము ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి అన్నారు. నష్టపరిహారాలన్నీ చెల్లించే వరకు,ప్రాజెక్టు పనులు కొనసాగనివ్వమని మా గ్రామస్తులు అందరము ఏకగ్రీవంగా తీర్మానిం చుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి గారు,చోక్ల తండా సర్పంచ్ రాజా రాం, ఉపసర్పంచ్ పిన్నెం శ్రీశైలం,మాజీ ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు,మాజీ సర్పంచ్ పిన్నం లత రాజు, అన్నెపు రాములు, రావుల నందు, ఎడ్ల దర్శన్ రెడ్డి, జిన్న మల్లేశం వళ్ళందస్ పరమేష్,దొంకేన అశోక్,పిన్నం నారాయణ, లింగ రెడ్డి, జిన్న నర్సింహ,పాండు, హరిబాబు,అనిల్,బాబ,మహిపాల్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసిలు,మాజీ వార్డు సభ్యులు,భునిర్వాయితుల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల వద్దనుకుంటే 'ఊయల' వుంది.. ఆపద వస్తే 'బాలసదనాలు' ఉన్నాయి..!

– భ్రూణ హత్యలు.. అక్రమ దత్తత జోలికి వెళ్లొద్దు – సిడిపిఓ రేఖల మమత





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24,( ప్రజాజ్యోతి ):** ఆడపిల్ల వద్దనుకుంటే ప్రభుత్వ ఆసుపత్రులలో 'ఊయల' పథకం ద్వారా ప్రత్యేక ఉయ్యాలల ఏర్పాటు వుంది.. ఆడపిల్లకు ఏదైనా ఆపద వస్తే అక్కున చేర్చుకునేందుకు బాలసదనాలు ఉన్నాయి.. వాటిని వినియోగించుకోవాలి కానీ.. భ్రూణ హత్యలకు పాల్పడటం.. అక్రమ దత్తత తీసుకోవడం.. బాల్య వివాహాలు చేయటం వంటి అక్రమాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు సిడిపిఓ రేఖల మమత. మంగళవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మిర్యాలగూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో నిర్వహించిన మండల స్థాయి బేటి బచావో – బేటి పడావో కార్యక్రమం లో భాగంగా కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ మండల స్థాయిలోని అన్ని డిపార్ట్మెంట్ల వాళ్ళ సహకారంతో ఆడపిల్లల్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఆడపిల్లలుచదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలుకల్పిస్తుందని, ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు, ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలోవేయవలసిందని కోరారు.అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదు అని తెలియజేశారు. తహసిల్దార్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ బాలలకి భద్రత కల్పించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసినట్లైతేసమస్యలను తగ్గించగలుగుతాము అని తెలియజేశారు. ఎంపీడీవో శేషగిరి శర్మ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీల సభ్యులు పర్యవేక్షణ చేస్తూ గ్రామాలలో ఆడపిల్లల చదువు,భద్రత, అక్రమ దత్తత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.బాలికలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అని, బాల్య వివాహాలు చేసుకోకూడదని కోరారు. అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మొయినుద్దీన్, మండల విద్యాధికారిధర్మానాయక్ ,ఏపీఎం దిలీప్, నిజాముద్దీన్, కార్మిక అధికారి శేషారత్నం జిల్లా బాలల పరిరక్షణ విభాగం రమనీ, పోలీసు శాఖ నుండి పిసి ఉషా , అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రాధిక, వాణి ,నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## మార్చి మొదటి వారంలో పేదలకు ఇండ్లు: మంత్రి ఉత్తమ్

- – నెరవేరనున్న మంత్రి కల
- – రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు
- – ఇందిరమ్మ ఇండ్ల పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి
- – రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం
- – సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం – పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- – రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** మార్చి మొదటి వారంలో రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్లను రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంప్ ఆఫీస్ లోఏర్పాటు చేసిన మీడియా విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని 2011 లో నాడు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్ నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లులో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని కానీ రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసి డంపింగ్ యార్డ్ మాదిరిగా మార్చిందని మండిపడ్డారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల , కృషి ఆకాంక్షలతో తిరుగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, 1 ప్లాట్ కు రూ. 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని ఒక్క ఫ్లాట్ విస్తీర్ణం 325 స్క్వేర్ ఫీట్ ఉంటుందని వివరించారు. రూ.75కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్నగర్ లోకల్ లో ఇండ్లు లేని వారికి, నిరుపేదలు, తెల్ల రేషన్ కార్డు కలిగిన 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. రెండవ విడతలో హుజూర్నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగుతుందని ఎంపిక ప్రక్రియలో ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, తాసిల్దార్ లు పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.విలేకరుల సమావేశంలో ఎస్పీ కే నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

– ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

– ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, జనరల్, ఒకేషనల్ పరీక్షలకు జిల్లా నుండి హాజరుకానున్న 27018 మంది విద్యార్థులు

– జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వెల్లడి





**నల్గొండ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):** బుధవారం నుండి మార్చి 18 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా, ఇంటర్ విద్య శాఖ కమిషనర్ కృష్ణాదిత్యలతో కలిసి హైదరాబాద్ నుండి ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై మాట్లాడుతూ బుధవారం నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, జనరల్ ,ఒకేషనల్ విద్యార్థులు కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకుగాను సంబంధిత అధికారులతో ఇది వరకే సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని, 5 నిమిషాల తర్వాత ప్రధాన గేట్లు మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ తో పాటు, తాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని, పరీక్ష విధులు నిర్వహించే వారికి గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని, పరీక్షల సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ తో పాటు, సిట్టింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని, పరీక్షలకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 9848309004 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా శాఖల అధికారులు ప్రత్యేకించి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ చట్టం అమలు చేయాలని, పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలన్నీ మూసివేయాలని ఆయన ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు 45 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 45 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు, అలాగే వచ్చే నెల 14 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, డిఈఓ బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు





**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 24,ప్రజా జ్యోతి.** జిల్లా స్థాయిలో నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్రం ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన 9 వ తరగతి విద్యార్థి కార్తికేయ ను ప్రధానోపాధ్యాయులు సాయన్న శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది.గైడ్ టీచర్ గా వ్యవహరించిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయురాలు సరోజన లక్ష్మి ని ప్రశంసించడం జరిగింది.ఈ నెల 26 వ తేదీన హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి ప్రతిభ పరీక్షలో పాల్గొంటాడని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మరియు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొని విజయం సాధించిన నిజామాబాద్ జిల్లా జట్టు లో భాగమైన 9వ తరగతి విద్యార్థి బుష్రా ను మరియు విద్యార్థిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగభూషణం ను ప్రధానోపాధ్యాయులు సాయన్న, కమ్మర్పల్లి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్ వీడిసి అధ్యక్షులు భోగ రామస్వామి క్యాషియర్ బుచ్చి మల్లయ్య వీడీసీ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

### ఇందల్వాయి మండలంలోని గంగారం తాండ

## గ్రామపంచాయతీ పరిధిలోని వైకుంఠధామం

– ప్రతి కులస్తులు వారు సమానంగా వినియోగించుకోవాలి
– గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 24** ఇందల్వాయి మండలం కేంద్రంలోని గంగారాం తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వైకుంఠధామం గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉన్న సామూహిక స్థలమని గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి కులానికి చెందిన ప్రజలు ఎలాంటి లేదా బావ లేకుండా వైకుంఠధామాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో శాంతి గ్రామ ప్రజలు కూడా సర్పంచులకు స్పందించి ఐక్యతతో గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ వైకుంఠధామం చూడడానికి వెళ్ళిన వారిలో.. గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ఉప సర్పంచ్ ధూమ. బలరాం నాయక్ గోవర్ధన్ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.




### తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యయన శాఖకు

## కొత్త బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ కనకయ్య నియామకం



**నిజామాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యయన శాఖ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ పి. కనకయ్య నియమితులయ్యారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ప్రొఫెసర్ కనకయ్య నియామక పత్రాన్ని స్వీకరించారు. ఆయన నియామకం విశ్వవిద్యాలయ వర్గాల్లో ఆనందాన్ని కలిగించింది. ప్రొఫెసర్ పి. కనకయ్య గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, అకాడెమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్, డీన్, అడ్మిషన్స్ డైరెక్టర్ తదితర కీలక పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. పరిపాలనలో విశేష అనుభవం కలిగిన ఆయన ప్రస్తుతం సీనియర్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. విద్యా ప్రమాణాల పెంపు, అకాడెమిక్ వ్యవస్థ బలోపేతం దిశగా ఆయన కృషి విశేషమని సహచరులు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్‌కు ప్రొఫెసర్ కనకయ్య కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అభినందనలు తెలియజేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు అధ్యయన శాఖ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, విద్యార్థుల అకాడెమిక్ ప్రగతికి అవసరమైన చర్యలు చేపడతానని ఆయన పేర్కొన్నారు.

## పంటలు సాగు పై రైతులకు శాస్త్రవేత్తలచే శిక్షణ




**దర్పల్లి :పిబ్రవరి/24 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో బుధవారం, ఫిబ్రవరి 25వ తేదీ ఉదయం 10:00 గంటలకు, వరి పంటపై శాస్త్రవేత్తలతో ప్రత్యేక రైతు శిక్షణా కార్యక్రమం వరి పొలం నుంచే ప్రత్యక్ష ప్రసారం నిర్వహించబడుతుది. రైతులకు కొందరికి పంటలపై అవగాహన లేకుండాశీ అత్యధికం లేకుంటే తక్కువ మందులు వాడకం చేసి నష్టపోతున్నారు. వ్యవసాయం అనేది సమయానికి పంటలకు కావలసిన ఎరువులు గాని కలుపు నివారణ గాని తగిన సమయంలో చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చు అని అది ఎలాగో కొందరు రైతుల కన్నా అవగాహన కల్పిద్దామని ఈ కార్యక్రమాన్ని గ్రోమోర్ యాజమాన్యం నిర్వహిస్తుంది దీనికి రైతులందరు గాంధీ చౌక్ దగ్గర మన గ్రోమోర్ సెంటర్ లో హాజరు కావాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న అటవీ శాఖ అధికారులు




**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 24,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి అటవీ శాఖ రెంజ్ అధికారి ఇచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు కమ్మర్ పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామానికి ఉదయం ఇసుక రవాణా చేస్తుండగా కన్సర్న్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్ ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. కోనాపూర్ కు చెందిన లకావత్ రాజేంధర్ వాసంగట్టు తండా అటవీ అధికారులు ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని అటవీ రేంజ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఉంచి అతనిపై కేసు నమోదు చేశారు, ఇలాంటి కార్యకలాపాలలో ఇతరులు ఎవరైనా పాల్గొంటే వారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## కొమ్మెర మల్లన్న జాతర ఘటనపై తీవ్ర ఖండన

– దోషులకు కఠిన శిక్షలు విధించాలి: బండారి నరేష్



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 24 (ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూల్ జిల్లాలోని కొమ్మెర మల్లన్న జాతర సందర్భంగా కుల వివక్ష నేపథ్యంలో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం అమానుషమని నిజామాబాద్ రూరల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండారి నరేష్ తీవ్రంగా ఖండించారు. జాతరకు వెళ్లిన రజక దంపతులు గణేష్, మౌనిక మరియు వారి రెండు నెలల పసిబిడ్డపై కొందరు దాడికి పాల్పడగా, ఆ ఘటనలో పాప ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక శిశువు ప్రాణాలు కోల్పోవడం సమాజానికి మచ్చతెచ్చే ఘటనగా పేర్కొన్నారు. ఈ దారుణ ఘటనపై బీసీ సమాజం మొత్తం ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని, కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణం కోసం అందరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనకు పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం బీసీలకు అండగా నిలిచి రక్షణ కల్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి తగిన పరిహారం, భద్రత కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు."జై బీసీ... జై జై బీసీ" అంటూ సంఘీభావం వ్యక్తం చేశారు.

## నూతన ప్రజాప్రతినిధులకు గౌరవ సన్మానం

– అయ్యప్ప పౌండేషన్ చైర్మెన్ శ్రీనివాస్



**ఆర్మూర్, పిబ్రవరి 24(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణంలో అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు, వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లను సన్మానించారు.అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరు కౌన్సిలర్లను ఒక చోటకు చేర్చి సన్మానించడం గొప్ప విషయం అని అన్నారు. 36 మంది కౌన్సిలర్లు ఒక చోటుకు చేరడం గతంలో ఇప్పుడు జరగలేదని అది అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాత్రమే జరిగిందని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నామని, పాలకవర్గ సభ్యులు కూడా తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్ లు, నాయకులు మెడిసిటీ దాము, ఫౌండేషన్ ప్రెసిడెంట్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ చేపూర్ గణేష్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ వన్నెల్ దేవి లావణ్య, ముఖ్య సలహాదారులు రిటైర్డ్ ఎంఈవో సాయన్న, మెంబర్లు లింబాద్రి గౌడ్, మల్లేష్ గౌడ్, ఒడ్డేన్న, చిన్నారెడ్డి, నరేష్ ప్రముకులు తమ్మీ శ్రీనివాస్, వెంకట్ రామిరెడ్డి, గిరి, శెట్పల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2025 2026



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పటిస్తాత్మకంగా చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్-2025 సెకండ్ ఎడిషన్ లో భాగంగా రాష్ట్రస్థాయిలో జరుగుతున్నటువంటి చివరి రోజు జరిగిన క్రీడలలో కామారెడ్డి జిల్లాకు చెందిన బాల్ బ్యాడ్మింటన్ లో మొదటి బహుమతి తోపాటు 100000/- లక్ష రూపాయల నగదు వాలీబాల్ లో ద్వితీయ బహుమతి తో పాటు75,000/- రూపాయలు నగదు, నెట్ బాల్ లో బాలుర జట్టు తృతీయ బహుమతి తో పాటు 50,000/- రూపాయలు నగదు, కారం డబుల్స్ లో ప్రణయ్ సిహెచ్ రాజు తృతీయ బహుమతి (బ్రాంజ్ పతకం) తో పాటు పదివేల రూపాయల నగదు, అథ్లెటిక్స్ జావలిన్ త్రో అండర్ 20 విభాగంలో పరుశురాం మొదటి బహుమతి (బంగారు పతకం) తోపాటు 20000 రూపాయల నగదు మరియు జావలిన్ త్రో అండర్ 20 విభాగంలో ఈశ్వర్ తృతీయ బహుమతి (బ్రాంజ్ పతకం) తో పాటు 10000 వేల రూపాయల నగదు, కరాటే లో సిహెచ్ వంశీ 68 కేజీల విభాగంలో ద్వితీయ బహుమతి (వెండి పతకం) తోపాటు 15 వేల రూపాయల నగదు, 63 కేజీల విభాగంలో ధీ రోహిత్ సబ్ జూనియర్ తృతీయ బహుమతి (బ్రాంజ్ పతకం) తో 10,000/- రూపాయల నగదు గెలుపొందినారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందినటువంటి క్రీడాకారులకు మరియు కోచులకు శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఐ.ఏ.ఎస్ శుభాకాంక్షలు తెలియజేశారు మరియు హర్షం వ్యక్తం చేశారు అని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర గౌడ్ తెలియజేయడం జరిగింది.

### తెలంగాణ ఇన్నోవేషన్

## పంచాయితీ పోస్టర్ల ఆవిష్కరణ

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 24. (ప్రజాజ్యోతి)** టీజీఐసీ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎన్నో వేషన్ నిర్వహించబోతోంది కామారెడ్డి నిజామాబాద్ నిర్మల్ జిల్లాలకు సంబంధించిన యువతను ప్రోత్సహించడానికి ఈనెల 28న ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో నిజామాబాద్ హైట్ టవర్లు ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు టీజీఏసి కామారెడ్డి జిల్లా సెంటర్ గా స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉన్నందున వారి ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఇండస్ట్రియల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి, డిపిఆర్ఓ, ఈడిఓ, ఇతర టీజీఏసి మెంబర్స్ ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని యువత ఎవరైనా నూతనంగా ఆవిష్కరణలు చేపట్టే ఆలోచన ఉన్నవారు 28 నిజామాబాద్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.

## గ్రామ సభ నిర్వహణ

– గ్రామసభకు అన్ని శాఖల అధికారులు హాజరు

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 24 భిక్కనూరు (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలంలోని అంతం పల్లి గ్రామంలో మంగళవారం రోజు సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముఖ్యంగా ఈ సభలో పారిశుద్ధ్యం, తాగునీటి వసతులపై, వివిధ శాఖల అధికారులతో గ్రామస్తుల కు ప్రభుత్వం అందించే పథకాలను వివరించడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి పథంలో ఉందన్నారు. గ్రామ ప్రజలందరి సహాయ సహకారాలతో మండలానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపింది.



## టీజీపీఏ కామారెడ్డి జిల్లా సమీక్ష సమావేశం

**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి)** టిజిపిఏ కామారెడ్డి జిల్లా కమిటీ సమీక్ష సమావేశం ఈ నెల 21-02-2026 శనివారం రోజున జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సుధాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఇటీవల వెలువడిన జిల్లా కమిటీ రద్దు అంశంపై చర్చించేందుకు ఈ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో అన్ని విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు.

**సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలు:**

1 జిల్లా కమిటీ రద్దు అంశంపై జిల్లా టి జి టి ఏ నాయకులు సమావేశమై రాష్ట్ర కమిటీతో మాట్లాడగా, ఇదే కమిటీ యథావిధిగా కొనసాగుతుందని రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్ ప్రకటనలో తెలిపారు. 2 కామారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు.3 జిల్లా కమిటీకి సంబంధించిన ఏ అంశమైనా ముందుగా జిల్లా కమిటీతో చర్చించి, అనంతరం జిల్లా అధ్యక్షులు మరియు జనరల్ సెక్రటరీ మాత్రమే రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు.4 జిల్లా కమిటీలో సక్రమంగా పని చేయని సభ్యులను తొలగించే అధికారం అధ్యక్షులకు ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.5 గతంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కొక్కర సాయికుమార్ స్థానంలో నూతన ప్రధాన కార్యదర్శిగా బొంపల్లి బాలరాజు నియమించారు.6 జిల్లా కమిటీ డిస్ట్రిక్ట్/స్టేట్ గ్రూప్ చాటింగ్‌లో ప్రతి 15 రోజులకు ఒకసారి మాత్రమే పాల్గొనాలని, దీనిపై రాష్ట్ర నాయకుల నుండి ఎలాంటి బలవంతం ఉండరాదని తీర్మానించారు.7 రాష్ట్ర అధ్యక్షులు జిల్లా ఇన్‌చార్జితో కాకుండా నేరుగా జిల్లా అధ్యక్షులతోనే సంప్రదింపులు జరపాలని నిర్ణయించారు.8 కమిటీ నియమ నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎర్రోళ్ల ప్రేమ్ కుమార్ ను కమిటీ నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. 9 ఆయన స్థానంలో బస సాయిలు గారిని ట్రెజరర్‌గా నియమిస్తూ జిల్లా కమిటీ ఆదేశాలు జారీ చేసింది.గతంలోనే విస్తృత స్థాయి కమిటీ విధి విధానాలను ఎవరైనా అతిక్రమిస్తే వారిని కమిటీ నుండి తొలగిస్తామని తీర్మానం చేసినట్లు నాయకులు గుర్తుచేశారు.

**టిజిపిఏ కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు:**

గౌరవ అధ్యక్షులు – దుబ్బాక శంకర్అధ్యక్షులు – కొత్తపల్లి సుధాకర్జనరల్ సెక్రటరీ – బొంపల్లి బాలరాజువర్కింగ్ ప్రెసిడెంట్ – అట్కారి బబ్లూట్రెజరర్ – బస సాయిలు జిల్లా కమిటీ ఐక్యంగా పనిచేస్తూ గురుకుల విద్యా వ్యవస్థ అభివృద్ధికి కట్టుబడి ఉందని అధ్యక్షులు తెలిపారు.

## అభివృద్ధికై ఎల్లవేళలా కృషి



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 24** బీబీపేట మండలం లో గల మల్కాపూర్ గ్రామంలో మంగళవారం రోజున నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి అధ్యక్షతన మొదటి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సుధారాణి గ్రామసభను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశాడు. ఈ సమావేశంలో గ్రామస్తులు తమ సమస్యలను ప్రస్తావించగా వాటిపై చర్చించి తీర్మానాలు చేశారు. ప్రతి వార్డు మౌలిక సదుపాయాలు కల్పించడం, మురుగు కాలువలను నిర్మించడం, రాబోయే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసరా వికలాంగుల పింఛన్లు తదితర పథకాల ద్వారా చేసి అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తాము ఎన్నికైన వెంటనే గ్రామంలో గల విద్యుత్ మరమ్మతులు తాగునీటి సమస్య పై మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చేశామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో అర్హులైన నిజమైన నిరుపేద వారినీ గుర్తించి ఇస్తామని స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సుధారాణి, ఉప సర్పంచ్ రాజు,మరియు వివిధ వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాల వద్ద

## పటిష్టమైన పోలీస్ బందోబస్త్

– సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు
– జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 24. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించబడనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరిగేలా అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని మొత్తం 37 పరీక్ష కేంద్రాల్లో తేది నేటి నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడనున్నాయి. పరీక్షల సమయంలో శాంతిభద్రతలను పరిరక్షించుటకు మరియు పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144) అమలు చేయబడినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణలో భాగంగా ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత కొరకు ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.విధించిన నిబంధనలు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.పరీక్ష కేంద్రాల వద్ద నిషేధిత వస్తువులతో తిరగడం పూర్తిగా నిషేధించబడింది. పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది నేటి నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయం కంటే కనీసం అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. విధించిన నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహాయపడాలని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర కోరారు.

### ప్రకృతి వ్యవసాయం

## అవగాహన శిక్షణ కార్యక్రమం విజయవంతం



**గజ్వేల్ పిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** జగదేవ్‌పూర్ మండలంలోని అలీరాజ్‌పేట్ గ్రామంలో మంగళవారం నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జక్కుల తిరుపతి, ఏకలవ్య ఫౌండేషన్,గొల్లపల్లిలో గత నాలుగు సంవత్సరాల నుండి ప్రకృతి సేద్యం చేస్తున్న యువరైతు శ్రీనాథ్,మండల వ్యవసాయ అధికారి వసంతరావు హాజరై రైతులకు ప్రకృతి సేద్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధానాలు, జీవామృతం ఘనజీవామృతం తయారీ పద్ధతులు, సహజ కీటకనాశకాలు ఉపయోగించడం,ప్రకృతి సేద్య ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జక్కుల తిరుపతి, ఏకలవ్య ఫౌండేషన్ వారు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులు అధికంగా వినియోగించడం వల్ల సాగు వ్యయం పెరగటంతో పాటు భూసారం తగ్గిపోతుంది అని తెలిపారు. సేంద్రీయ కర్బనం తగ్గిపోవడం వల్ల పంట దిగుబడులు కూడా తగ్గుతున్నాయని, అలాగే రసాయనాల ప్రభావంతో ప్రజల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు కనీసం తన కుటుంబ అవసరాల కోసం అయినా సేంద్రియ వ్యవసాయం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా రైతులు ప్రాచీన నాటు వరి విత్తనాలైన చిట్టి ముత్యాలు, కాలానమక్, ఎర్ర బియ్యం, నల్ల బియ్యం,బుద్ధ వంటి రకాలను సాగు చేయాలని సూచించారు.ఈ విత్తనాలు అవసరమైన వారికి ఉచితంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శరణ్య, సిఆర్పిలు రాచకొండ లలిత, స్వాతి, ఉప సర్పంచ్,గ్రామానికి చెందిన రైతులు బాపురెడ్డి, రాచమల్ల కిష్టయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నిపుణులతో చర్చించారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లి ఈ విధానాలను తమ పొలాల్లో అమలు చేయాలని కోరారు.

## పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

– సొసైటీ మాజీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



**తొగుట, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):** ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సొసైటీ మాజీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి కోరారు. తొగుట మండల వ్యాప్తంగా గత సాయంత్రం కురిసిన అకాల వర్షంతో మొక్కజొన్న, పొద్దతిరుగుడు, బిర్నిస్, టమాటా వంటి వివిధ రకాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను మంగళవారం పరిశీలించామని, వర్షంతో చేతికొచ్చిన పంట నేల పాలవడంతో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వడగళ్ళ వర్షంతో పౌల్ట్రీ ఫారాలు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గుడి కందుల, వరదరాజు పల్లి, గోవర్ధనగిరి గ్రామాలలో ప్రత్యేకంగా రైతులు బిర్నిస్ పంట ను సాగు చేయడం జరుగుతుందన్నారు. ఆ పంటలు పూర్తిగా చేతికి అందాయని, అకాల వర్షంతో రైతులకు పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. యాసంగి సీజన్ రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, ఉప సర్పంచ్ పైర పర్శయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

– జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు. ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడనున్నాయి. జిల్లాలో మొత్తం 20,035 మంది విద్యార్థులు , మొదటి సంవత్సరం 9,946 మంది, రెండో సంవత్సరం -- 10,089 మంది పరీక్షలకు హాజరుకానుండగా, 42 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఉచిత వైద్య శిబిరాలు, తగిన పోలీసు బందోబస్తు, 163 బి ఎన్. ఎస్ సెక్షన్ అమలు వంటి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని తెలిపారు . విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు.పరీక్షల సమయంలో ఒత్తిడికి గురైన విద్యార్థులు టోల్ ఫ్రీ నెంబర్ 14416 ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9949330191 ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్, 10వ, తరగతి

## వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు





**మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 24:** ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య పరిక్ష కేంద్రాలకు తరలించా లన్నారు.విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టిసి అధికారులు బస్సులు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మెడికల్ పోలీస్, ఆర్టీసీ, ట్రెజరీ, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

– దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

– తొగుట మండలంలో అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**తొగుట, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట, ఘనపూర్, కాన్గల్ గ్రామలలో నిన్న కురిసిన అకాల వర్షానికి పంట నష్టం అంచనా వేయడానికి జిల్లా వ్యవసాయ అధికారిని స్వరూప రాణితో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు చేతి కందిన పంట నష్టపోవడం ఎంతో బాధాకరమని, మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పువ్వు, బీర్నీస్ పంటలు దెబ్బతిన్నాయని దీంతో రైతులకు నష్టం జరిగిందని, రైతులు అధైర్య పడవద్దని, పంట నష్టం అంచనా కొరకు ఏడిఏ మల్లయ్య, మండల వ్యవసాయ అధికారి మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నష్టపోయిన రైతులు నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, సర్పంచ్ లు, రాంపురం రమేష్, ముదిరాజ్ చిక్కుడు కళావతి స్వామి, లచోళ్ళ రవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సంతోష్, ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందా సత్తయ్య, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, పంది రాజు, రమేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, రేపాక తిరుపతి, దేవునూరి పోచయ్య, కనికి స్వామి, ఉప్పలయ్య, ముక్కెర కనకయ్య, భరత్ మాజీ సర్పంచ్ నర్సింలు, తేజ తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్ రావును విమర్శిస్తే సహించేదిలేదు

– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నరసింహులు యాదవ్



**తొగుట, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):** మెదక్ ఎంపీ రఘునందన్ రావును విమర్శిస్తే సహించేది లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నరసింహులు యాదవ్ హెచ్చరించారు. తొగుట మండల కేంద్రంలో మంగళవారం తొగుట మండల బిజెపి అధ్యక్షులు చిక్కుడు చంద్రం ముదిరాజ్, విభిషన్ రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కులం పేరుతో రాజకీయం చేస్తున్న నీలం మధు భూకబ్జా దందాల చరిత్ర అని ప్రజలందరికీ తెలుసని, ఆ దందాలను కాపాడుకోవడానికే ముదిరాజ్ కులాన్ని అడ్డం పెట్టుకొని రఘునందన్ రావును విమర్శిస్తున్నారని, ఎంపీ పై విమర్శలు మానుకోని, ముదిరాజ్ ల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వంలో ముదిరాజులకు ఏ పనులు చేశారో సమాధానం చెప్పాలన్నారు. అనవసరంగా రఘునందన్ రావుని విమర్శిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ముదిరాజ్ కులాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తూ రఘునందన్ రావు దిష్టిబొమ్మలు దగ్ధం చేయించడం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. మున్సిపాలిటీ ఎక్స్ అఫీషియో ఓటు వేసింది ఒక యాదవ బీసీ బిడ్డకే అని, నీలశీ మధు, చిట్యాల గ్రామంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాలు, సంపదతో చేస్తున్న నీచ రాజకీయాలను మానుకోకపోతే తగిన బుద్ధి చెపుతామన్నారు. ఆయన చేసినటువంటి అక్రమ సంపాదన, మోసపూరితమైనటువంటి చర్యలు ఇస్నాపూర్ ప్రజలందరికీ తెలుసని, ముదిరాజు సామాజిక వర్గంలో ఆయన ఒకరే ఉన్నారా, ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్ చైర్మన్ పదవులు ఆయనకు మాత్రమే కావాలా, మిగతా వారు ఎవరూ బీసీ కులస్తులు కారా, నీలం మధు కు ఒక్కరికే చైర్మన్ పదవి ఇస్తేనే బీసీలకు ముదిరాజులకు న్యాయం జరిగినట్టా అని ప్రశ్నించారు. నీలం మధు అక్రమాలకు అడ్డుకట్ట వేసి అరాచకాలకు రఘునందన్ రావు ముగింపు పలికారన్నారు. కేవలం చైర్మన్ పదవి రాలేదన్న అక్కస్సుతో బీసీ కులాలను అడ్డం పెట్టుకొని రఘునందరావు పైన అనుచితంగా మాట్లాడిస్తున్న ఆయన తగిన ప్రతిఫలం అనుభవిస్తారని హెచ్చరించారు. ఆయన సర్పంచ్ గా ఉన్నప్పుడు చేసిన అక్రమాల చిట్టా మొత్తం తమ వద్ద ఉందని, తామంతా ఆయన గ్రామానికి వచ్చి చర్చకు సిద్ధంగా ఉంటామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లు గారి శ్రీకాంత్ రెడ్డి, పురుమండ్ల నవీన్ రెడ్డి, బోయిని మురళి ముదిరాజ్, ముచర్ల ఆంజనేయులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై కొమురవెల్లిలో ఆందోళన

– ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం – నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్




**కొమురవెల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):-** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన దాడి ఘటనకు నిరసనగా కొమురవెల్లి మండల కేంద్రంలోని పోలీస్ బొమ్మ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిందితులను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక, దళిత కుటుంబాల మహిళలపై దాడి చేసి చంటి పాప మృతికి కారణమైన భూస్వామ్య దొరలు శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులపై భారత న్యాయ సంహిత సెక్షన్ 103 కింద హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. అగ్రకుల పెత్తందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఆందోళనకు మద్దతుగా తెలంగాణ మత్స్యకారులు--మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ తేలు ఇస్తారీ పాల్గొన్నారు. అగ్రకుల అహంకారంతో దళిత, రజక మహిళలపై పాశవికంగా దాడి చేసినప్పటికీ ఇప్పటివరకు హత్య కేసులు నమోదు చేసి అరెస్టులు చేయకపోవడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పోలీసులు చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. వివరాల ప్రకారం ఈ నెల 15 నుంచి 20 వరకు జరిగిన జాతరలో దర్శనానికి వెళ్లిన దళిత, రజక మహిళలను గుడిలోనికి రానీయకుండా అడ్డుకుని, డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారు నిరాకరించడంతో దుర్భాషలాడి కొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన చంటి పాప తరువాత మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకపోవడమే కాకుండా బాధితులపైనే కేసులు పెట్టడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెల్లి బాలకిషన్, కర్రల ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తాడూరి ప్రవీణ్, సార్ల యాదయ్య, కానుగుల రాజు, శ్రావణ్ చారి, ఆరుట్ల దయానంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ అనుకూల వన సంరక్షణపై అటవీ కళాశాలలో జాతీయ సదస్సు










**ములుగు, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** సుస్థిర పట్టణ సహజ భూభాగాల కోసం వాతావరణ అనుకూల వనసంరక్షణ అనే అంశంపై ములుగు మండలంలోని ఫారెస్ట్ కళాశాల అండ్ రీసెర్చ్ సెంటర్ లో మంగళవారం జాతీయ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన అటవీ సంరక్షణ అధికారి డాక్టర్ సి సువర్ణ ఐఎఫ్ఎస్ జ్యోతి ప్రజ్వలనా చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ అటవీ అధికారులు విధాన రూపకర్తలు అధ్యాపకులు మరియు పరిశోధకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేట్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర సమన్వయ పూర్వక అమలు మరియు నిర్మిత నియంత్రణ వ్యవస్థల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ వాల్టా, మరియు క్యాంపావంటి విధానాలను సూచిస్తూ ప్రత్యేకంగా పట్టణ పరిసర మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో కఠిన మార్గదర్శకాలు, అంతర్జాకా సమన్వయం మరియు బాధ్యతాయుత విధానం అవసరాన్ని వివరించారు. చాలా సంరక్షణ భూగర్భ జలాలు వినియోగం వాటర్ నిర్వహణ విధానాల ప్రాముఖ్యతను ఆమె సందర్భంగా గొప్పగా చెప్పారు. తెలంగాణ లో రక్షిత ప్రాంతాల సమర్థ నిర్వహణ మరియు జీవవైవిధ్య పరిరక్షణ వాటి పాత్రను వివరించారు.

**వినయ్ కుమార్**

ఐఎఫ్ఎస్ పిసిసిఎఫ్ అండ్ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్, అటవీ సంరక్షణను సమతుల్యత కాత నిర్వహణ తో పోల్చుతూ సుస్థిర వనరుల నిర్వహణ అవసరాన్ని వివరించారు. జనాభా ఒత్తిడి భూగర్భ జలాల తగ్గుదల మరియు వ్యవసాయ రంగంలో ఉన్న సవాలను ప్రస్తావిస్తూ పంటల వైవిధ్యీకరణ మరియు వనరుల వృధాలు తగ్గించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

**సునీత ఏం భాగవత్**

**ఐఎఫ్ఎస్ ఉపాధ్యక్షురాలు, మేనేజిం బిగ్ డైరెక్టర్**

టీఎస్ ఎఫ్ డిసి ప్రతిస్పందనాత్మక చర్యల కంటే ముందస్తు పర్యావరణ ప్రణాళిక అవసరాన్ని వివరించారు మన మహోత్సవం,గ్రీన్ ఇండియా కార్యక్రమాల వంటి ప్రభుత్వ చర్యలను సూచిస్తూ పచ్చదనం పెంపతులకు అవి దోహద పడుతున్నాయని తెలిపారు.

**గోపిరెడ్డి వీరారెడ్డి ఐఏఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్**

తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వాతావరణ మార్పు,ప్రస్తుత వాస్తవం అని పేర్కొంటూ విధాన ఆధారిత చర్యల అవసరాన్ని వివరించారు. మౌలిక సదుపాయాల ప్రణాళికలు పర్యావరణం రక్షణ చర్యల సమీకరణను భారత్ ఫ్యూచర్ సిటీ దృష్టి వంటి రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు కార్యక్రమాలను ప్రస్తావించారు.

**డాక్టర్ భగవాన్ రిజిస్టర్ శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం**

తెలంగాణలో ఇటీవల భారీగా పడిన వర్షపాతం మరియు దాని ప్రభావం ముఖ్యంగా భావం పంటపై ఉన్న ప్రభావాన్ని ఉదాహరణగా పేర్కొంటూ వాతావరణ మార్పుల స్పష్టమైన ప్రభావాలను వివరించారు. అనుకున్న జాతుల ఎంపిక స్థిరమైన నాట్ల నమూనాలు మరియు మియావాకి అర్బన్ ఫారెస్ట్ వంటి వినూత్న విధానాల అవసరాన్ని తెలిపారు. శ్రీకృష్ణ ఐఎఫ్ఎస్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఈ సందర్భంగా ఆయన స్వాగత ప్రసంగం చేస్తూ మన సంరక్షణలో సమగ్ర ప్రణాళిక అమలు పర్యావరణ ఆవిష్కరణ అంతర్ శాకల సమన్వయం పరిశోధన విధాన అనుసంధానాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం అని ఆయన వివరించారు. రాష్ట్రంలో వన పరిశోధన మరియు సామర్థ్య వృద్ధికి ఎఫ్ సి ఆర్ ఐ ఒక నోడల్ సంస్థగా ఉన్న పాత్రను వివరించారు.

**డాక్టర్ జగదీష్**

సదస్సు అంశంపై సమగ్ర అవలోకనాన్ని అందించారు.ఈ సందర్భంగా సో వినీర్ ఆఫ్ ట్రాక్స్ ను విడుదల చేశారు. అనంతరం ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.

## ఉప సర్పంచ్ పదవి అడిగినందుకు
# ఇంటి నిర్మాణం అడ్డుకుంటున్నారు

- వార్డ్ మెంబర్ ఆవేదన





**వికారాబాద్, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్ పదవి కోరినందుకు తనపై కక్ష కట్టారని వికారాబాద్ మండలంలోని పీరంపల్లి గ్రామ వార్డ్ మెంబర్ మల్లేష్ ఆరోపించారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, తన ఇంటి నిర్మాణాన్ని కావాలనే అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ ఎన్నికల సమయంలో తనకు సహకరిస్తామని హామీ ఇచ్చిన ప్రజాప్రతినిధి మాట తప్పడంతో విభేదాలు తలెత్తాయని తెలిపారు. ఆ తరువాతే తనపై ఒత్తిడి పెంచుతూ, అధికారులను ప్రభావితం చేసి ఇంటి నిర్మాణ పనులను నిలిపివేశారని ఆరోపించారు. ఇంటి నిర్మాణానికి గతంలో అదే ప్రజాప్రతినిధి సమక్షంలో ముగ్గు వేయడం జరిగిందని, అప్పట్లో ఎటువంటి అభ్యంతరాలు లేవని పేర్కొన్నారు. ప్రస్తుతం సరైన ధ్రువపత్రాలు లేవని చెప్పిస్తూ నిర్మాణాన్ని అడ్డుకోవడం వల్ల తాను మానసిక వేదనకు గురవుతున్నానని చెప్పారు. తనకు న్యాయం చేయాలని, సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని మల్లేష్ విజ్ఞప్తి చేశారు.

## పరిగిలో ఇంటర్ పరీక్షల నేపథ్యంలో సెక్షన్ 163 అమలు

**పరిగి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ఐపిఈ) ఫిబ్రవరి/మార్చి--2026 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పరిగి మండలంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. పరీక్షలు 25 ఫిబ్రవరి 2026 నుండి 13 మార్చి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరగనున్నాయి. వికారాబాద్ జిల్లా కలెక్టర్ అలాగే జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు పరిగి మండల తహసీల్దార్ ఓ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వరి సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పూర్వపు సెక్షన్ 144 సిఆర్.పి.సి.) అమలు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో అమల్లో ఉంటాయి. ఈ క్రమంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నాలుగు మందికిపైగా వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదు. ఎటువంటి ఆయుధాలు తీసుకెళ్లరాదు. పరీక్షా సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. అయితే అంత్యక్రియలు, వివాహ ఊరేగింపులకు ఈ ఆంక్షలు వర్తించవని స్పష్టం చేశారు.

పరిగి పట్టణంలోని క్రింది పరీక్షా కేంద్రాల్లో ఈ ఆదేశాలు అమలులో ఉంటాయి: ప్రభుత్వం జూనియర్ కాలేజ్, పరిగి (సెంటర్ కోడ్-57005)
పల్లవి జూనియర్ కాలేజ్, పరిగి (సెంటర్ కోడ్-57226)
విజ్ఞాన్ జూనియర్ కాలేజ్, పరిగి (సెంటర్ కోడ్-57225)
గ్లోబల్ జూనియర్ కాలేజ్, పరిగి (సెంటర్ కోడ్-57228)
టిజి. డబ్ల్యుఆర్ఐఇఎస్ బాయ్స్, పరిగి (సెంటర్ కోడ్-57014)

పరీక్షల సజావుగా నిర్వహణకు పోలీసులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయనున్నట్లు తెలిపారు.

## సమిష్టి కృషితోనే స్పోర్ట్స్ మీట్
# విజయవంతం

- సైబరాబాద్ సీపీ డా.ఎం. రమేష్
- క్రీడల్లో రాణించాలి.. ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,అదే సమయంలో వ్యక్తిగత జీవితంలో ఆర్థిక క్రమశిక్షణతో మెలగాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ సూచించారు.ఈ నెల 18వ తేదీ నుంచి 21 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 విజయవంతం కావడానికి కృషి చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు.గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో, పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను సీపీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో అన్ని విభాగాల సిబ్బంది శక్తి వంచన లేకుండా సమిష్టిగా కష్టపడ్డారని గుర్తు చేశారు.క్రీడల్లో పాల్గొన్న సిబ్బంది ఎటువంటి గాయాలు లేకుండా క్షేమంగా వారివారి యూనిట్లకు తిరిగి వెళ్లడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో జరగబోయే అన్ని క్రీడల్లోనూ సైబరాబాద్ పోలీసులు ఇదే ఉత్సాహంతో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న సిబ్బందిని గుర్తించి,వారికి తగిన శిక్షణ అందిస్తామని,తద్వారా జాతీయ స్థాయి పోటీల్లోనూ పతకాలు సాధించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

**వృత్తి నైపుణ్యం - కుటుంబ బాధ్యత :** సిబ్బంది తమ విధుల్లో ఉత్పాదకతను పెంచుకోవాలని, తద్వారా వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన సమయాన్ని కేటాయించే అవకాశం ఉంటుందని సీపీ పేర్కొన్నారు. నూతన సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవాలనుకునే వారికి పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఎవరి దగ్గరైనా వినూత్న ఆలోచనలు ఉంటే నేరుగా తనను కలిసి నిస్సంకోచంగా చెప్పవచ్చన్నారు.

**ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తం :** పోలీసు సిబ్బంది ఆర్థిక వ్యవహారాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు.అధిక లాభాల ఆశతో ఎక్కువ వడ్డీకి డబ్బులు పెట్టి మోసపోవద్దని,బ్యాంక్ వడ్డీ కంటే ఎక్కువ ఇస్తామనే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైనా సహచర సిబ్బంది అధికంగా అప్పులు చేస్తున్నట్లు గమనిస్తే, తోటివారు వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్,సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంత రావు,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కుమ్మేరలో పసికందు చావుకు కారణమైన
# నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



**పరిగి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** కుమ్మేర జాతరలో రజక కుటుంబం పై జరిగిన దాడిలో పసికందు మృతి పట్ల పరిగి పట్టణంలో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నీరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్

**ప్రజాసంఘాల డిమాండ్**

పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేర జాతరలో రజక కుటుంబంపై అగ్రకుల పెత్తందారులు దాడి చేసిన ఘటనలో 2 రెండు నెలల పసికందు చావుకు కారకులైన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి, పసి కందు కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. వారిపై కుల వివక్ష, పసికందు హత్య నేరంపై కేసు పెట్టాలని అన్నారు. నేటికీ కులవివ క్షత అంటరానితనం ఎస్సీ, ఎస్టి, బీసీ లపై అణిచివేతలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో ఇంత పెద్ద ఘటన జరిగిన కూడా కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు స్పందించకపోవడం చాలా దురదృష్టకరం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇలాంటి కులదుహంకార హత్యలు జరుగ కుండా కఠిన చర్యలు తీసుకువాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యం. వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంగం దోమ మండల అధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్, గొరబంజారా హక్కుల సంగం అధ్యక్షులు వినోద్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్, రాజు నాయక్, హబీబ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం షీ టీం ప్రత్యేక చర్యలు





**సబ్‌డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు**

**పరిగి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** మహిళలు, బాలికల భద్రతను పరిరక్షించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న షీ టీం సమర్థవంతంగా సేవలందిస్తోందని పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు అన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు పరిగి డిఎస్పీ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ వాలీ స్కూల్లో పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ సునీల్‌కుమార్ సమక్షంలో విద్యార్థులకు పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్ 100, షీ టీం హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత వంటి విషయాలను వివరించారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అలాగే సైబర్ నేరాలపై (హెల్ప్‌లైన్ నం. 1930) సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ పాల్గొన్నారు.

# రూ.14.20 కోట్ల నిధులతో పలు భవనాల నిర్మాణం

- రోడ్ల అభివృద్ధి కోసం రూ 6.12 కోట్ల నిధులు
- అభివృద్ధి కోసం తగ్గేది లేదు
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ పరిధిలో గల పలు గ్రామాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.6.12 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ముఖ్యంగా వివిధ గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ 6 కోట్ల 12 లక్షల నిధులు మంజూరైనట్లు చెప్పారు. నూతనంగా ప్రారంభించనున్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇటు పనులను సంబంధిత కాంట్రాక్టర్లు సకలంలో ప్రారంభించెల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని గ్రామాల్లో కూడ రోడ్డు సౌకర్యం మెరుగుపడటంతో ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని చెప్పారు.అదేవిధంగా 2025--2026 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే విడుదలైన రూ.14.20 కోట్ల నిధులతో నూతన గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, మహిళా సమాఖ్య భవనాలు, అలాగే ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. ఇట్టి పను లు త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇదే ఆర్థిక సంవత్సరంలో మరో రూ.20.3 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. తాండూర్ నియోజకవర్గ సమ గ్రాభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆశీస్సులతో అనేక నిధులు తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. అంతేకాకుండా అభివృద్ధి కోసం నేను నిధులైన తీసుకురావడం కోసం వెనకాడే ప్రసక్తి లేదని చెప్పారు.

## గ్రోత్ X 2026 పరిశ్రమ-సాంకేతిక సమగ్రతలో
# తర్వాతి దశను నిర్మించే వేదిక

- తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ఇతర దేశాల మాదిరిగా వైద్య పరిశోధనల కోసం మానవ అవయవాల వినియోగానికి చట్టసవరణ అవసరం: డా. నాగేశ్వర్ రెడ్డి






**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన గ్రోత్‌ఎ 2026 సమ్మిట్‌లో తెలంగాణ ప్రభుత్వం ఐటీ,ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్య, శాసన వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేగంగా మారుతున్న సాంకేతికత ఆధారిత, పోటీ ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో హైదరాబాద్, తెలంగాణ భారతదేశానికి తర్వాతి దశ ఏమిటి? అనే అంశంపై గ్రోత్ X ఒక సమయోచిత,వ్యూహాత్మక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రెండో ఎడిషన్ గ్రోత్‌ఎ 2026 ఒక రోజు పాటు సాగిన జాతీయ స్థాయి సదస్సు. పరిశ్రమ, సాంకేతిక నిపుణులు, అకాడెమియా, వెంచర్ ఫండ్స్,విధాన నిర్ణేతల మధ్య సమన్వయాన్ని వేగవంతం చేయడం ఈ వేదిక లక్ష్యం. సమ్మిట్‌లో కీలక ప్రసంగాలు,విధాన చర్చలు, స్టార్టప్ ప్రదర్శనలు,ఇన్నోవేషన్ చాలెంజ్ పోర్టల్ ఆవిష్కరణ,థాట్ లీడర్‌షిప్ రిపోర్ట్ విడుదల నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా.నాగేశ్వర్ రెడ్డి, స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు,సీఈఓ పావన్ కుమార్ చందన తదితరులు పాల్గొని ప్రసంగించారు.సమ్మిట్ థీమ్‌పై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గ్రోత్‌ఎలోని X అనేది మనం కలిసి కనుగొనాల్సిన తెలియని భవిష్యత్తును సూచిస్తుందని అన్నారు.గణితంలో X అనేది పరిష్కరించాల్సిన సమీకరణం,సాంకేతికతలో అది ప్రయోగం, అభివృద్ధిలో అది రూపాంతర దశ అని వివరించారు.ఇది కేవలం ఒక ఈవెంట్ కాకుండా భవిష్యత్ వృద్ధిపై వ్యూహాత్మక సంభాషణ అని ఆయన అన్నారు.ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో భౌగోళిక రాజకీయాల ప్రభావం పెరుగుతోందని, సరఫరా గొలుసులు సామర్థ్యంతో పాటు స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని పునర్నిర్మాణం అవుతున్నాయని,కృత్రిమ మేధస్సు (AI) వంటి సాంకేతికతలు వ్యాపార నిర్ణయాలను వేగవంతం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిభ, మౌలిక వసతులు మరియు స్పష్టమైన విధానాలు కలిగిన ఎకోసిస్టమ్స్‌నే ముందంజలో నిలుస్తాయని చెప్పారు.ప్రపంచ మార్పులకు ప్రతిస్పందించడమే కాకుండా ముందుండి నడిపిస్తోందని ఆయన అన్నారు.

# సీనియర్ సిటిజన్ల సంక్షేమం, భద్రత

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** చైతన్యపురి డివిజన్ పరిధిలోని ద్వారకాపురం సీనియర్ సిటిజన్స్ సేవాసమితి వారి పదవ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైతన్యపురి డివిజన్ భారస పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల సంక్షేమం, భద్రత మరియు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలు వివిధ సేవలను,పథకాలను అందిస్తున్నాయి అని అన్నారు.60 ఏళ్లు పైబడిన వారికి ఆరోగ్య పరీక్షలు,పెన్షన్లు,రైల్వే బస్సు రాయితీలు మరియు 65 వయస్సు వారికి ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి సీఐ సైదులు,ద్వారకాపురం సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు ప్రసాద్, రాఘవ రెడ్డి,పానకాల రావు,లక్ష్మీ నారాయణ,సురేష్ నాయుడు,శ్రవణ్, విశ్వనాథ్, శ్రీనివాస్, కేఎస్ శాస్త్రి, రంగాచారి, సుబ్బారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కలకత్తా చామంతితో అధిక లాభాలు



**మర్పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో హార్టికల్చర్ అధికారిని అక్షిత రైతు అవగాహన కార్యక్రమం చేపట్టారు రైతు మీరాబాయి గోపాల్ రెడ్డి పొలంలో వేసిన కలకత్తా చామంతి తోటని సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పూలు పండ్ల తోటల వల్ల అధిక లాభాలు పొందవచ్చని ఆమె పేర్కొన్నారు రైతు ఒక ఎకరం వేసిన కలకత్తా చామంతి తోటతో అధిక లాభాలు మరియు ఎంతో ఆహ్లాదకరంగా ఉండటంతో రైతులకు బారి పని నుండి విముక్తి ఉంది రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్పులు స్పికర్లు, వస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈవో మహేష్ కుమార్, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**మర్పల్లి, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన పెద్ద గొల్ల పాండు అనారోగ్యంతో బాధపడుతు సోమవారం రాత్రి మృతి చెందదు. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ననగారి కొండల్ రెడ్డి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపుతు పాండు అంత్యక్రియల నిమిత్తం ఐదు వేల రూపాయలు నగదును పంపగా స్థానిక మాజీ సర్పంచ్ ననగారి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మనిలా సురేష్ కుమార్ యాదవ్ తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు.. ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, సురేశ్,హరి కిషన్ రెడ్డి, మల్లా రెడ్డి, సంజీవ్ యాదవ్, వార్డు సభ్యుడు సామెల్,శేఖర్, మాణిక్యం,రవి, భాగయ్య, అనంతయ్య, భాస్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఆదర్శ వార్డుగా 5వ వార్డు సాయి గణేష్ కృషి



**పరిగి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** మండలంలోని రూపఖాన్‌పేట్ గ్రామంలోని 5వ వార్డు సభ్యుడు సాయి గణేష్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామంలో రాత్రి వేళల్లో చీకటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని, వెంటనే స్పందించి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాత్రివేళ సురక్షితంగా సంచరించేందుకు ఈ లైట్లు ఎంతో ఉపయుక్తంగా మారాయి. "గ్రామ ప్రగతే నా లక్ష్యం -- ప్రజల అభివృద్ధే నా ధ్యేయం" అనే సంకల్పంతో పనిచేస్తున్న సాయి గణేష్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. యువ నాయకత్వంలో రూపఖాన్‌పేట్ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షించారు.

## భూసాని ఎల్లారెడ్డి ప్రథమ వర్ధంతి



**ఎల్బీనగర్, (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మాధవ్ నగర్‌లో భూసాని ఎల్లారెడ్డి సంవత్సరికం సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లిన స్థానిక నాయకులు, "మాధవ్ నగర్ ప్రెసిడెంట్ గోపాల్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్" మరియు మిత్ర బృందం కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సేవలను స్మరించుకున్నారు. "కంటికి కనిపించని దూరంలో ఉన్నా, హృదయానికి దగ్గరగా ఉన్న దైవం మీరు. మిమ్మల్ని ఎప్పటికీ మరువలేము" అంటూ భావోద్వేగంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, స్థానికులు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మిత్రులు, కుటుంబ సభ్యులు కుమారుడు సాకేత్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

## సీఎస్ కె. రామకృష్ణ రావు

కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి ) రాష్ట్రంలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






రామకృష్ణారావు సంబంధిత అధికారులకు ఆదేశించారు.మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో పరీక్షల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి ఈ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు.
పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్లు అనుమతించరాదని, సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే ప్రశ్నాపత్రాల సీల్ తెరవాలని ఆదేశించారు. కేంద్రాల వద్దకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా ఏర్పాట్లు బలోపేతం చేయాలని సూచించారు.పరీక్షల నిర్వహణలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు.అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా వైద్య శాఖ చర్యలు తీసుకోవాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణను స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు.

# 'ప్రజాజ్యోతి' ఎఫెక్ట్...

## ప్రమాదకర బావిని పూడ్చివేసిన అధికారులు

కొడిమ్యాల, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): మండలంలోని డబ్బు తిమ్మయపల్లి గ్రామంలో 'ప్రమాదం పొంచి ఉన్న



పట్టించుకోరా..?' అనే కథనం ఇటీవల ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితం కాగా స్పందించిన అధికారులు ప్రమాదకరంగా ఉన్న బావిని మట్టితో పూడ్చివేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రజాజ్యోతి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ ఎస్ సి ప్రీ ఫైనల్ పరీక్షల కేంద్రం ఆకస్మిక తనిఖీ

రాయికల్,ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లీపూర్ లో ఎస్ఎస్ సి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న పరీక్ష కేంద్రాన్ని విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షా అనంతరం పిల్లలకు రాబోవు ఎస్ఎస్ సి ఫైనల్ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తగు సూచనలు, సలహాలు ఇచ్చారు పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిడి కి గురికావద్దని, ఉపాధ్యాయులు చెప్పే సూచనలు పాటించాలని, పరీక్షలు అయ్యే వరకు పాఠశాలలో జరిగే తరగతులకు తప్పకుండ హాజరు కావాలని సూచించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవి కుమార్, మల్లారెడ్డి లు పాల్గొన్నారు




# రాష్ట్రస్థాయిలో రజత పతకం సాధించిన జెడ్పిహెచ్ఎస్ మేడిపల్లి విద్యార్థిని

మేడిపల్లి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) జె ఎన్ ఎస్ స్టేడియంలో హనుమకొండలో నిర్వహించిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో జెడ్పిహెచ్ఎస్ మేడిపల్లి విద్యార్థిని పి. భవాని రజతపతకం సాధించి ప్రతిభ కనబర్చింది. రాష్ట్ర స్థాయిలో మెరిసిన ఈ విజయంతో పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమైంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హమీద్, పీడీ పుష్పలత మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థినిని అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.గ్రామ సర్పంచ్ మకిలి దాసు భవానిని ప్రత్యేకంగా అభినందించి, గ్రామానికి పేరు తీసుకువచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు.




# ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

## - మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి
## - మెట్ పల్లిలో యువతకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత

మెట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ): ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ అన్నారు. మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 22న మెట్ పల్లిలో చేపట్టిన ఓపెన్ ఉద్యోగ మేళకు హాజరై ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన పలువురు యువతకు మంగళవారం నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుత ఆధునిక యుగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడానికి మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచించారు. కాగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ గా ఓంకారి నవీన్ కుమార్ లు విజయం సాధించగా మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్న సందర్భంగా యాసిన్, బిస్మిల్లాలను మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా,



అధ్యాపకులు పులిమామిడి ప్రవీణ్ కుమార్ (ఎంఏ ఇంగ్లీష్), నాయకులు మైలారపు రాంబాబు, కోట కిరణ్ కుమార్ (ప్రముఖ సామాజిక సేవకులు), సిబ్బంది డీ. మనోహర్, బీ. రాజేందర్, బీ. అఖిల, ఎం వేణు, బీ. మాధవి, పలువురు యువత పాల్గొన్నారు.

# భర్త LLB .. భార్య BCom

## వృత్తి రాజన్న సన్నిధిలో భిక్షాటన

వేములవాడ, ఫిబ్రవరి, 24:ప్రజా జ్యోతి. వేములవాడ రాజన్న సన్నిధిలో కదిలించే గాథ... రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పుణ్యక్షేత్రం వేములవాడ. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆ రాజరాజేశ్వరుని సన్నిధిలో ఇప్పుడు ఒక దీన గాథ... అందరినీ కదిలించి వేస్తోంది. కాన్వెంట్ చదువులు, ఉన్నత డిగ్రీలు ఉన్నా.. కాలం చేసిన గాయానికి ఆ దంపతులు నేడు యాచకులుగా మారారు.★
అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతూంటే.. ఆశ్చర్యపోయిన అధికారులు!★
వేములవాడ ఆలయ పరిసరాల్లో భిక్షాటన చేస్తున్న వారికి పోలీసులు, అధికారులు కలిసి ఇటీవల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ గుంపులో ఉన్న ఒక జంటను పలకరించిన అధికారులకు నోట మాట రాలేదు.వారు మాట్లాడుతున్న అనర్గళమైన ఇంగ్లీష్, వారి ఆహార్యం చూసి అవాక్కయ్యారు.
భర్త జలంధర్ రెడ్డి: లా (LLB) పూర్తి చేసిన విద్యావంతుడు.
భార్య శిరీష: బీకాం కంప్యూటర్స్ చదివిన పట్టభద్రురాలు.
కరీంనగర్‌కు చెందిన ఈ దంపతులు ఇక్కడికి ఎందుకు వచ్చారో తెలిస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. భార్య ఆరోగ్యం క్షీణించడంతో, ఆమెకు తోడుగా ఉంటూ.. రాజన్నే దిక్కని నమ్మి ఇక్కడికి వచ్చారు. చిన్న చిన్న పనులు చేసుకుంటూ, ఆ దేవుడి ప్రసాదంతోనే కడుపు నింపుకుంటున్నారు. నేటి కాలంలో చిన్న కారణాలకే విడిపోతున్న జంటల మధ్య.. భార్య కోసం సర్వం వదులుకుని అండగా నిలిచిన ఆ భర్త ప్రేమ చూసి అధికారులు సైతం భావోద్వేగానికి లోనయ్యారు.★
ఆస్తులున్నా.. ఆదరణ కరువైన వృద్ధులు కేవలం ఈ దంపతులే కాదు..అక్కడ సుమారు 100 మందికి పైగా యాచకులు ఉన్నారు. వారిలో అత్యధికులు వృద్ధులే. వారి గాథలు వింటే సమాజం ఎటు వెళ్తుందో అర్థం కావట్లేదు...
కన్నపిల్లల వేధింపులు: కొందరు కొడుకులు, కోడళ్లు పెడుతున్న హింస భరించలేక ఇక్కడికి చేరారు.
భయం నీడలో: ఇంటికి వెళ్తే పిల్లలు కొట్టి చంపుతారేమో అన్న భయంతో రాజన్నను ఆశ్రయించారు.
దిక్కులేని స్థితి: "ఆస్తులు ఉన్నాయి, అంతస్తులు ఉన్నాయి.. కానీ మమ్మల్ని ప్రేమించే మనసున్న మనుషులు లేరు. అందుకే మా రాజన్నే మమ్మల్ని సాదుతున్నాడు" అంటూ ఆ వృద్ధులు బోరున విలపించడం అక్కడి వాతావరణాన్ని విషాదంలోకి నెట్టింది.★



అధికారుల భరోసా: "వేధించే వారిపై కఠిన చర్యలు"
ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. ఆలయ పరిసరాల్లో భిక్షాటన నిషేధమని, అయితే సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.★
వృద్ధులను ఆదరించకుండా వీధుల్లోకి నెట్టే పిల్లలపై, వారిని వేధించే బంధువులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. కౌన్సిలింగ్ ద్వారా వారిని తిరిగి తమ ఇళ్లకు పంపేలా ప్రయత్నిస్తాం" అని ఆయన పేర్కొన్నారు.★
ఉన్నత చదువులు చదివిన జలంధర్ రెడ్డి, శిరీషల కథ మన విద్యావ్యవస్థకు, సమాజానికి ఒక హెచ్చరిక. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం మనిషిని ఎంతటి స్థితికైనా దిగజార్చగలవని, కానీ ఆ కష్టాల్లోనూ వీడని వారి బంధం ఒక గొప్ప పాఠమని ఈ ఘటన నిరూపిస్తోంది...

# అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

## రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు
## బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి

సుల్తానాబాద్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) అవినీతి, అక్రమాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని కర్రే సంజీవరెడ్డి



ప్రశ్నించారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆర్టీఏ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను బయట పెట్టిన వెంకటరమణారెడ్డిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. కామారెడ్డిలో షబ్బీర్ అలీ అనేక అక్రమాలకు పాల్పడ్డారని న్యాయబద్ధంగా వెల్లడించినందుకే ప్రతీకార చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నించేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును అడ్డుకుని గృహ నిర్బంధం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. పోలీసులు సైతం అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని, ఈ వ్యవహారాలన్నింటినీ నమోదు చేసుకుంటున్నామని తెలిపారు. గతంలో తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పాలన కంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధ్వాన్నంగా వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ప్రజలు క్రమంగా బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. 2029 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు ప్రజా వ్యతిరేక విధానాలకు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రౌడీయిజానికి పాల్పడిందని ఆరోపించారు. ధర్మపురి అరవింద్ ఎన్నికల ప్రాంతాల్లో అధికారులతో వాగ్వాదానికి దిగిన ఘటన దానికి నిదర్శనమని తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలనకు ప్రజల మద్దతు పెరుగుతోందని, తెలంగాణలోనూ బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్ యాదవ్, పార్టీ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మెండే శంకరయ్య, ఎల్లంకి రాజు, కొల్లూరి సంతోష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి , ఎర్రం సంతోష్ రెడ్డి, మహేష్ పటేల్, వలస సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై ఉద్యోగ సంఘాల హర్షం..

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేసినందుకు మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యోగ సంఘాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వనికి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పేరు మార్చి డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ గా మారుస్తూ 1.20 కోట్ల ప్రమాద బీమా, 60 సంవత్సరాల లోపు సహజ మరణం చెందితే 10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ మంజూరు చేస్తున్నట్లు క్యాబినేట్ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, కార్మిక, ఉపాధ్యాయుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ, డి సమర సేన్, గాజుల సుధర్శనం లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉద్యోగుల ఉపసంఘం చైర్మన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పరిశ్రమలు, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ దామోదర రాజనరసింహ, ఐఏఎస్ అధికారుల కమిటీ సభ్యులైన నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, శ్రీ కె. రామకృష్ణారావు ప్రధాన కార్యదర్శిలకు ధన్యవాదాలు తెలిపారు. గతం లో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యగులను ప్రపంచ బ్యాంకు షరతులు అంగీకరించి నాటి ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ ఏర్పాటు చేసి ఎంతో మంది ఉద్యోగులను మానసిక ఒత్తిడి కి గురిచేసిందని వైద్యవిధాన పరిషత్ ఉద్యగులకు నెల నెల జీతాలు రాక ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వం నుండి లభించే ఎలాంటి సౌకర్యాలు లభించేవి కావని, సమస్యల పరిష్కారానికి టీజీఈజేఏసీ తరుపున ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. ఈ ప్రజాప్రభుత్వం 12500 మంది ఉద్యోగస్తులకు, 200 హాస్పిటల్స్ లలో ఒక గొప్పవరం ప్రకటించిందన్నారు. ఇక నుండి వారికి 010




పద్దు కింద నెలసరి జీతభత్యాలు, ఇతర ప్రయోజనాలు పొందుతారని, వైద్యవిధాన పరిషత్ లో పనిచేసే స్టాఫ్ నర్స్ లకు నర్సింగ్ ట్యూటర్ గా వెళ్ళే అవకాశం లభిస్తుందని ఇది ఉద్యోగ సంఘాల ఐక్యాతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమము లో ఉద్యోగ సంఘ నాయకులు గాజుల సుధర్శనం, సయ్యద్ జబీ, ఏ. జయంత్ కుమార్, జె. రాజు, మెట్ట శ్రీకాంత్, ఎండి రియాజ్ పాషా, కరుణాకర్, బొల్గం సాగర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు

మెట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సోమవారం సాయంత్రం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు



లింబాద్రి, వైస్ ఛైర్మన్ గా ఓంకారి నవీన్ కుమార్ గెలుపొందగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులతో కలిసి మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ ఓంకారి నవీన్ కుమార్లు గెలుపొందిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెట్ పల్లి మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళిక అంశాలను సీఎం రేవంత్ రెడ్డితో ఈ సందర్భంగా వారు చర్చించారు. మెట్ పల్లిని ఆదర్శవంతమైన మున్సిపల్ గా తీర్చిదిద్దడానికి ముందుండి పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిల్లా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

## జిల్లా సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహణ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 24:పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్లా శ్రీనుబాబు జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. జిల్లా సర్పంచ్ ఫోరం నాయకుడు ఆర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతిని



ధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు కేక్ కట్ చేసి శ్రీనుబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడు శ్రీనుబాబు అని కొనియాడారు. ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీనుబాబు సేవలు విశేషమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, పన్నూరు సర్పంచ్ మహేష్, తోటగోపాయ్యపల్లి సర్పంచ్ రమేష్, నగరంపల్లి సర్పంచ్ శ్రీలత, నాగారం సర్పంచ్ శ్రీదేవి రెడ్డి, కన్నాల సర్పంచ్ గట్టయ్యతో పాటు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ఆడబిడ్డల కళ్యాణంతో తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం
## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.99,11,484 విలువైన కల్యాణ లక్ష్మి –షాదీ ముబారక్ చెక్కులను చింతకుంట విజయరమణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లు సంతోషకరంగా జరిగి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం వెల్లివిరియాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మండలంలో కొత్తగా 22,152 రేషన్ కార్డులు అందించామని, మొత్తం కుటుంబ సభ్యుల సంఖ్య 63,836కి చేరిందని వెల్లడించారు. ప్రతినెల 357.856 క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని చెప్పారు.
రానున్న రోజుల్లో హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని, అర్హులైన



వారందరికీ పింఛన్లు అందజేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో సుల్తానాబాద్ మండలాన్ని నిర్లక్ష్యం చేసిందని, పలు కార్యాలయాలను తరలించి అభివృద్ధిని అడ్డుకుందని విమర్శించారు. గ్రామాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం సర్పంచ్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారని తెలిపారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 26 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించిందన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ ప్రాంతాల్లో 80 శాతం స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు సన్నవడ్లకు బోనస్, రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో రూ.21 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, ప్రజల ఆశీస్సులతో మరింత అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, తహసీల్దార్ బషీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండలంలోని సర్పంచులు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి
# పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి




**సత్తుపల్లి ఫిబ్రవరి24 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని లలిత కుమారి హాస్పిటల్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెను, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా బేగం,వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలతను కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. పూజల అనంతరం వారు ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా ఆకుటి బాబురావు, మాంగతాయారుల కుమార్తె మానస వివాహం సందర్భంగా ఆమెను ఆశీర్వదించినారు. మరియు కాంగ్రెస్ నాయకులు డివిఎస్ చారి ఇటీవల గుండెకు స్టంట్ వేయగా, వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు, సలహాలు ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ కృష్ణయ్య,కమల్ పాషా,రఫీ, యూనిస్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,స్వామి వారి భక్తుల, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యువజన నాయకుడుపై
# కత్తులతో కర్రలతో దాడికి ప్రయత్నించిన రౌడీషీటర్
### – తమ్మరపు లక్ష్మణ్



**బోనకల్ ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి** గోవిందపురం గ్రామంలో రోజు రోజుకి మితిమీర పోతున్న రౌడీ షీటర్ లక్ష్మణ్ ఆగడాలు సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఉమ్మినేని రమేష్ పొలం వద్ద ఉండగా రౌడీ షీటర్ తమ్మరపు లక్ష్మణ్ మరియు తన అనుచరులతో కత్తులు కర్రలతో దాడికి ప్రయత్నించగా రమేష్ కేకల వేయడంతో చుట్టుపక్కల ఉన్న రైతులు సంఘటన స్థలానికి చేరుకునే సరికి వారు పారిపోయారు గతంలో ఒక పంచాయతీ విషయంలో తమ్మరపు లక్ష్మణ కు న్యాయం జరగలేదని ఉమ్మినేని రమేష్ పై కక్ష పెట్టుకొని దాడికి పాల్పడ్డాడని యువజన నాయకుడు రమేష్ అన్నారు అదేవిధంగా రెండు సంవత్సరాల క్రితం ఒక హత్య కేసులో 16 మందిరిని అన్యాయంగా ఇరికించారు ఆ కేసులో ఉమ్మినేని రమేష్ ముద్దాయిగా ఉన్నాడు ఆ కేస్ తీర్పు త్వరలో రానున్నది కనుక రమేష్ పై అన్యాయంగా దాడులు చేస్తూ లేనిపోని విషయాలపై బురద జల్లుతూ అతనిపై చెడు ప్రచారం చేస్తూ కొంతమంది వ్యక్తులు ఇలాంటి నీచ నికృష్ట చర్యలకు పాల్పడుతున్నారు రౌడీ షీటర్ లక్ష్మణ్ నుండి మా యువజన నాయకున్ని రక్షించాలని బోనకల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కు విన్నవించారు తమ్మరపు లక్ష్మణ అనే రౌడీషీటర్ మరియు తన అనుచరులు ప్రశాంతంగా ఉన్న ఊరిని శాంతి భద్రతలకు ఆటంక కలిసే విధంగా దాడులకు ప్రయత్నిస్తున్నాడు అతనిపై గతంలో ఎస్సీ అట్రాసిటీ రెండు కేసులు మరియు మూడు కేసులు మొత్తం ఐదు కేసులు ఉన్నవి రౌడీ షీటర్ నుండి మా ఊరిని కాపాడాలని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని కోరుకుంటున్నాము

# టీబీ రహిత తెలంగాణ కోసం కృషి చేయాలి
### – జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ సుబ్బారావు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** టీబీ రహిత తెలంగాణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్.వి.సుబ్బారావు సూచించారు. మండలం లోని బైరవునిపల్లి గ్రామంలో మంగళవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ను నిర్వహించారు. ప్రత్యేక వైద్య శిభిరం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలో క్షయ వ్యాధి లేకుండా చేయాలని సూచించారు. అందుకు ప్రతీ ఒక్కరూ టీబీ పై విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. క్షయ వ్యాధి పై ప్రతీ ఒక్కరికి . అవగాహాన కలిగి ఉండాలని సూచించారు. రోగులకు ఉచితంగా.. ముందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్రమం తప్పకుండా వాడితే వ్యాధి నివారించవచ్చునని అన్నారు. జిల్లాలో పూర్తిగా క్షయ నివారణ కేంద్రంగా గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండపనేని లక్ష్మణ్య, మండల వైద్యాధికారి డాక్టర్.శ్రావణ్ కుమార్, డాక్టర్.సన, ఉప సర్పంచ్ ఆలేటి మహేష్, పంచాయతీ కార్యదర్శి రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
### – 4 కేంద్రాల్లో పరీక్షలు
### – 5 నిముషాలు ఆలస్యమైనా అనుమతి: ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్






**ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:** నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లందులో 4 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి 5 నిముషాలు ఆలస్యమైనా అనుమతి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 4 పరీక్షా కేంద్రాలలో మొదటి సంవత్సరం 928, ద్వితీయ సంవత్సరం 826 మంది విద్యార్థులు రెగ్యులర్, సప్లమెంటరి పరీక్షలు రాయనున్నారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అసౌకర్యం కలగవద్దని మంచినీరు, మరుగుదొడ్లు, మెడికల్ వసతులు కల్పించినట్లు తెలిపారు. పరీక్షలకు 46 మంది ఇన్విజిలేటర్ లను నియమించినట్లు, సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా హాల్ టికెట్ తీసుకోని రావాలని సూచించారు. చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లను నియమించడం జరిగిందని, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, హై పవర్ కమిటీ పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, 30 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రానికి వచ్చేలా జాగ్రత్తలు వహించాలని కోరారు.

# సంఘక్షేమాభివృద్ధి క్రైస్తవ సమాజ బలోపేతమే లక్ష్యం

- క్రైస్తవ సంఘాల క్షేమం కోసం ఎఐసిసి పర్యటనలు వేగవంతం
- రన్ ఫర్ జీసస్‌తో సంఘ ఐక్యతకు నాంది
- మండలాల వారీగా సమీక్షలు - యూనియన్ బలోపేతంపై దృష్టి
- ఈస్టర్ ముందు మహా కార్యక్రమాలకు ఎఐసిసి సిద్ధం



**కల్లూరు, ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి** క్రైస్తవ సంఘాల క్షేమాభివృద్ధి, సమాజ బలోపేతమే లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఎఐసిసి) కట్టుబడి పనిచేస్తుందని నియోజకవర్గ అధ్యక్షులు రెవరెండ్ పగడం దాస్ తెలిపారు. ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, తల్లాడ మండలాల్లో కమిటీ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులను కలుసుకుని సంఘ క్షేమాభివృద్ధి, క్రైస్తవ సమాజ సమస్యలు, యూనియన్ బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు. మండలాల్లో సేవకుల సహవాస సదస్సులు నిర్వహించడం, స్థానిక సమస్యలను సమీక్షించడం జరిగినట్లు తెలిపారు. రానున్న ఈస్టర్ పండుగకు ముందు రోజు రన్ ఫర్ జీసస్ యేసు కొరకు పరిగెత్తుట అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సంకల్పంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కల్లూరు టీజిఎం ప్రేయర్ టవర్‌లో రాష్ట్ర అధ్యక్షుల సూచనల మేరకు త్వరలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి నతానియల్, కన్వీనర్ మన్నేపల్లి కెనడి రాజు ఐదు మండలాలు కలయ తిరిగారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల అధ్యక్షుడు తేళ్ల ఎబినేజర్, పెనుబల్లి అధ్యక్షుడు కోట దేవదానం, వేంసూరు అధ్యక్షుడు మోదుగు ఓనేసిమ్, సత్తుపల్లి అధ్యక్షుడు ఖమ్మంపాటి రవి, తల్లాడ అధ్యక్షుడు గుర్రాల కరుణాకర్, పైలా దానియల్, మంచాల యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- సీఎస్ రామకృష్ణ రావు
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ,పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్,అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు,జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- సీఎస్ రామకృష్ణ రావు
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ,పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్,అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు,జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా విద్య విద్యార్థులలో
# అభ్యసన సామర్థ్యాలను పరిశీలించండి
### – నాణ్యమైన డేటాను రాష్ట్రానికి అందించండి – జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధనా మండలి రాష్ట్రవ్యాప్తంగా ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసిపై 33 జిల్లాలలో ఒక శాంపుల్ సర్వేను రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్నది.దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ఆదేశాల మేరకు 1 నుండి 5వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికిగాను ఏడు మంది రిసోర్స్ పర్సన్ లు హైదరాబాదులో శిక్షణ పొందారు. 23,24 తేదీలలో జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ఎంపిక చేసిన 194 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోర్సు డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని మాట్లాడుతూ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, విద్యార్థులతో వారి స్థాయిలోనే మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తగా టాస్క్ షీట్లను చూపిస్తూ ఎప్పటికప్పుడు వచ్చేటువంటి ట్యాంజేరిన్ అనే యాప్ లో నమోదు చేయాలని తద్వారా జిల్లా మరియు రాష్ట్రానికి నాణ్యమైన డేటా అందుతుంది అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి,సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి నిహిత్ రిసోర్స్ పర్సనలు శ్రవణ్ కుమార్, నాగిరెడ్డి, శేషు,సుస్మిత, ఏసుబాబు, స్వాతి,134 మంది జిల్లా శిక్షణ సంస్థ విద్యార్థులు, 60 మంది నాలుగు (సెంట్ లారెన్స్, అనిబిసెంట్, ట్రినిటీ,బ్రౌన్స్ )కళాశాలకు చెందిన బిఈడి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్ ప్రగతిపై స చివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి)
హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగ ళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ అధ్యక్షతన రిమ్స్ అభివృద్ధిపై కీలక సమీక్షా స మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిమ్స్ మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రు ల ప్రస్తుత ప్రగతిపై సమగ్ర



నివే దికను రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్ సమర్పించా రు. ఆసుపత్రిలో అందుబాటు లో ఉన్న మౌలిక సదుపాయా లు, వైద్య సేవల స్థితిగతులు, సిబ్బంది భర్తీ, పరికరాల విని యోగం తదితర అంశాలపై ప వర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీ క్షలో ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చోంగ్తు, వైద్య, విద్య సంచాలకులు (డిఎం ఈ) డాక్టర్ నరేంద్ర కుమార్ పాల్గొని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచిం చారు.రిమ్స్ అభివృద్ధి పనుల సమర్థ పర్యవేక్షణ కోసం డాక్ట ర్ విమల థామస్, ఎగ్జిక్యూటీ వ్ ఇంజనీర్ శేషగిరి రావులను ప్రత్యేక అధికారులుగా నియ మించాలని సమావేశంలో నిర్ణ యించారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ప్రజలకు నాణ్యమై న, ప్రత్యేక వైద్య సేవలు అం దించడమే లక్ష్యంగా ప్రణాళి కలు అమలు చేస్తున్నట్లు అధి కారులు తెలిపారు.

## ఎంతకాలం ఉంటానో తెలియదు..

మొదటిపేజీ తరువాయి..

ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్..
నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే.
తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉ ంటుంది. ఈ కార్యక్రమంలో టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ శ్రీదేవి,హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

# అరాచకాలు, దౌర్జన్యం తో ము న్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది

**పోలీసులు అందుకు వత్తాసు పలికారు**

**ప్రశ్నించినందుకే పార్టీ నేతలపై కేసులు**

**బహిరంగంగా పోలీసులను దూషించిన వారిపై చర్యలు లేవు**

**బిఆర్ఎస్ నేతలనే వేధింపుల కు గురి చేస్తున్నారు**

**వచ్చేది మాదే ప్రభుత్వం**

**ఎక్కడ దాగివున్న వెతికి తీ స్తాం**

**నిలిచిపోయిన మున్సిపాలిటీ లలో తక్షణమే ఎన్నికలు నిర్వ హించాలి**

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**అదిలాబాద్ జైల్లో మాజీ ఎ మ్మెల్యే బాల్క సుమన్ ను ప రామర్శించిన కేటీఆర్**

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):
ఇటీవల జరిగిన మున్సిపాలి టీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున అరాచకాలకు దౌర్జ న్యాలకు పాల్పడిందని, వీటికి పోలీసు అధికారులు కొందరు వత్తాసు పలికారని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
అదిలాబాద్ జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఇత ర పార్టీ నేతలను మంగళ వా రం పరామర్శించిన అనంత రం పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలతో కలిసి జి ల్లా జైలు ఎదుట మీడియాతో భారత రాష్ట్ర సమితి (బిఆర్ ఎస్)వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ మాట్లాడారు. రాష్ట్ర వ్యా ప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని అరాచకాలు చేసినా కాం గ్రెస్ పార్టీకి, భారతీయ జనతా పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పార ని, తమ పార్టీ అభ్యర్థులను బెదిరించడం, భయపెట్టడం, దాడులు చేయడం లాంటి అ రాచకాలు కాంగ్రెస్ పార్టీ చేసిం దని అన్నారు. ఇదే కాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును అప హాస్యం చేసే విధంగా అనేక మున్సిపాలి టీల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను, దుర్మా ర్గాలను మొత్తం రాష్ట్రం గమ నించిందని అన్నారు. మంచి ర్యాల జిల్లా క్యాతన్‌పల్లి ము న్సిపాలిటీలో తమ పార్టీకి 10 స్థానాలు, మాతో పొత్తులో ఉన్న సిపిఐ పార్టీకి 4 స్థానాలు – మొత్తం 14 స్థానాలు వస్తే అ ధికారం చేజిక్కకుండా కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చేసిందని, కేవలం ఏడు స్థానాలు 22 స్థా నాల్లో గెలిచినా అప్రజాస్వామి కంగా ఆ మున్సిపాలి టీని ద క్కించుకునే అధికార దాహం, కక్కుర్తి కాంగ్రెస్ పార్టీ చూపిం చిందని ఆరోపించారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచ న మేరకు స్థానిక మంత్రి వివేక్ దురాగతాలు, అధికార యం త్రాంగం పూర్తిగా అరాచకంగా ప్రవర్తించి ప్రజలు ఇచ్చిన తీ ర్పును అపహాస్యం చేశారని అన్నారు. కేవలం అక్కడే కా కుండా అనేక ప్రాంతాల్లో, ము ఖ్యంగా రంగారెడ్డిలోని ఇబ్ర హీంపట్నం వంటి చోట్ల కూడా ఇదే రకమైన అరాచకాన్ని కాం గ్రెస్ పార్టీ చేసిందని అన్నారు. అయితే క్యాతన్‌పల్లిలో ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మా 14 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి లొంగకుండా నిలబడి తే, మా పార్టీ మహిళా కౌన్సిల ర్ల మీద కాంగ్రెస్ పార్టీ కౌన్సిల ర్లు అసభ్యంగా ప్రవర్తించి దా డికి దిగినా అక్కడ ఉన్న మం త్రి గానీ, ఎంపీ గానీ నవ్వుకుం టూ చూశారు కానీ నిలువరిం చే ప్రయత్నం చేయలేదని, ఇం త దిగజారుడు రాజకీయం బ హుశా దేశ చరిత్రలో ఎక్కడ కూడా జరిగి ఉండదని అన్నా రు.మరోవైపు జనగామలో కూ





డా దళిత మహిళా కౌన్సిలర్ ను చేయి పట్టి బలవంతంగా గుంజి చిల్లరగా ప్రవర్తించారని, అయితే క్యాతన్‌పల్లి మున్సి పాలిటీలో కాంగ్రెస్ అరాచ కా లను, అధికారుల అక్రమాల ను ప్రశ్నిస్తే తమ మాజీ ఎమ్మె ల్యే బాల్క సుమన్ తో పాటు ఉపాధ్యక్షులు, మున్సిపల్ ఉ పాధ్యక్షులు మూల రాజిరెడ్డి ని, ఇంకొంతమంది పార్టీ నేత లను అరెస్ట్ చేసి ఆదిలాబాద్ సెంట్రల్ జైలుకు తరలించారని అన్నారు. అయితే అరాచకాల ను అడ్డుకున్నందుకే మా పార్టీ నాయకుల పైన అక్రమ కేసు లు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి సొంత పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కానీ, బీజేపీ ఎంపీ అరవింద్ కానీ అ డ్డగోలుగా పోలీసులను బండ బూతులు తిట్టిన, బట్టలు ఊ దదీసి కొడతా అన్న, ఈడియ ట్ అంటూ యూజ్ లెస్ ఫెలో అంటూ మాట్లాడినా పోలీసు లు ఎలాంటి కేసులు పెట్టలేద ని అన్నారు. అయితే రాష్ట్ర డీజీపీ ఒక పార్టీకి ఒక న్యా యం, కాంగ్రెస్ – బీజేపీకి ఇంకో న్యాయం అన్నట్లు వ్యవహరి స్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ నా యకుల అరాచకాలు డీజీపీకి కనిపించడం లేదా అని కేటీ ఆ ర్ ప్రశ్నించారు. మరోవైపు క్యా తన్‌పల్లి మున్సిపాలిటీలో ఒ క్కొక్కరికి మూడు కోట్ల రూపా యల డబ్బులు ఆశ చూపినా నిజాయితీ కలిగిన బిడ్డలుగా కౌ న్సిలర్లు లొంగలేదని, మీ పై సలు వద్దు, ఖచ్చితంగా మా నాయకుడు కేసీఆర్ వెంట ఉంటాం, మా సోదరుడు సు మన్ వెంట ఉంటా మంటూ అండగా నిల బడ్డారని అన్నా రు. ఇంత బలంగా నిలబడిన మా పార్టీ కౌన్సిలర్లకు, పొత్తు ధర్మానికి అనుగుణంగా నిలబ డిన సిపిఐ నాయకులకు ధ న్య వాదాలు తెలియ జే స్తు న్నామని అన్నారు. అయితే సుమన్‌ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న వాళ్ళ కి ఒక్కటే చెబుతున్నా సుమ న్ కి ఇవాళ జైలుకు పోవడం కొత్త కాదు, ఉద్యమ కాలంలో అనేకసార్లు జైలుకు పోయిం డు, ఆరు నెలలకు పైగా వివిధ సందర్భాల్లో జైల్లో ఉన్నాడు, పోలీసుల అరాచకాలు, పోలీ స్ స్టేషన్లు అయితే లెక్కలో లే నంత గొప్పగా పోరాటం చేసిం డు, అలాంటిది రేవంత్ రెడ్డి ఈ అక్రమ కేసుతో మా నాయ కుడిని భయపెట్టిస్తా మంటే ఎ వరూ భయపడరని అన్నారు. ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకో రేవంత్ రెడ్డి, మళ్ళీ నువ్వు చిప్పకూడు తినే టైం వస్తుం దని, తప్పకుండా ఆ రోజు ను వ్వు తగిన శిక్షను అనుభవిస్తా వు అని శాపనార్థాలు పెట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కూ డా పెద్ద పెద్ద సినిమా డైలాగు లు కొట్టినాడు – రెడ్ బుక్ ఉం డదు, పింక్ బుక్ ఉండదు, కా కి బుక్ ఉంటుంది అని.
మరి ఈ రోజు కాకి బుక్ ఎక్కడికి పోయింది? మీ పోలీసులను యూజ్ లెస్ ఫెలో అన్నా, బట్ట లు ఊడదీసి కొడతాం అన్నా కేసు ఎందుకు పెట్టడం లేదు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కేంద్రంలో అధి కారంలో ఉంది కాబట్టి వాళ్లకు ఒక నీతి, ప్రతిపక్షంలో ఉన్నా ము కాబట్టి మాకు ఒక నీతి అ నే విషయాన్ని డీజీపీ తెలియ జేయాలని, డీజీపీ గానీ, రేవం త్ రెడ్డి గానీ అధికారం ఎవడికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవు తారు, రాష్ట్రంలో గులాబీ జెం డా ఎగురుతుంది. కచ్చితంగా మీ అరాచకాలకు అప్పుడు తగిన శిక్షను అనుభవిస్తారు అని అన్నారు.
ఈరోజు చట్టా లను, ప్రజాస్వామ్యాన్ని, న్యా యాన్ని, రాజ్యాంగాన్ని తుంగ లో తొక్కే ప్రతి ఒక్కరిని వదిలి పెట్టకుండా ఎక్కడున్నా పట్టు కొని కచ్చితంగా శిక్షిస్తాం అ న్నారు.ఇక ఎలక్షన్ కమిషన్ కూడా ప్రజాస్వామికంగా, రా జ్యాంగబద్ధంగా పనిచేయాల ని విజ్ఞప్తి చేశారు. వెంటనే క్యాతన్‌పల్లి, ఇబ్రహీంపట్నం, ఖానాపూర్‌లలో ఎన్నికలు ని జాయితీగా, పారద ర్శకతగా పెట్టాలని, సీసీ కెమెరాల మ ధ్య సీనియర్ అధికారుల ప ర్యవేక్షణలో ఎన్నికలు జరగ నివ్వండి అని,గెలిచిన వాళ్ల ను ప్రమాణ స్వీకారం చేయని య్యండి అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొంతమంది పో లీసులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారు. అలాంటి వాళ్ళు అవసరమైతే కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేయాలని హెచ్చరించారు. ఎవరు ఎవరైతే తప్పులు చే శారో వాళ్ళందరినీ గుర్తుంచు కొని కచ్చితంగా వాళ్లను వది లిపెట్టేది లేదని, మా ఎమ్మెల్యే ఆదివాసీ బిడ్డ కోవ లక్ష్మి పైన కూడా అక్రమంగా కేసు పెట్టా రని అన్నారు. నిజాయితీగా పార్టీ పని చేసి, ప్రజాస్వామి కంగా ప్రజల తీర్పును గౌర వించేలా కాపాడుకోవడమే ఆ మె చేసిన తప్పా? ఇలా అడ్డ గోలుగా అక్రమ కేసులు పెడు తున్న ప్రతి ఒక్కరూ రానున్న రోజుల్లో శిక్ష అనుభవిం చక త ప్పదు అని హెచ్చరించారు.ఈ మొత్తం మున్సిపల్ ఎన్నికల దుర్మార్గాలను ఎలుగెత్తి బయ టకు తీసుకువచ్చిన మీడియా కి, సోషల్ మీడియాలో బలం గా మా పార్టీ తరపున పనిచే సిన సోషల్ మీడియా వారి యర్లకు, ప్రజలకు ప్రతి ఒక్క రికి ధన్యవాదాలు తెలియజే స్తున్నాను అని అన్నారు.ఈ రోజు కూడా భారీ ఎత్తున తర లి వచ్చిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రతి ఒక్కరికి పార్టీ తరపున హృదయపూ ర్వక ధన్యవాదాలు తెలియ జే స్తున్నామన్నారు. సుమన్ మరియు పార్టీ నాయకుల బె యిల్ కోసం న్యాయస్థానాల ను పార్టీ లీగల్ న్యాయస్థానా ల్లో ప్రభుత్వ అరాచకాలను ఎ దిరిస్తున్నదని అన్నారు. న్యా య నిపుణులు, మా లీగల్ టీమ్ అంతా ఉన్నారు. మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉంది. కోర్టు తప్పకుండా ప్రజా స్వామ్యాన్ని కాపాడుతుందని నమ్ముతున్నాం అన్నారు. త ప్పు చేసిన వాళ్ళని శిక్షించాల ని, ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసే విధంగా మరి మా మహి ళా కౌన్సిలర్ల మీద అసభ్యంగా ప్రవర్తించారో, వారి మీద చర్య లు తీసుకోవా లని, వారిని జై ల్లో పెట్టాలని, మా నాయకుల ను వదిలిపెట్టండి అని చెప్పి న్యాయస్థానానికి కూడా మా న్యాయవాదులు అప్పీల్ చేస్తా రు. మాకు న్యాయస్థానాల మీ ద నమ్మకం ఉంది, తప్పకుం డా న్యాయం గెలుస్తుందని అ న్నారు.

### ఆ వెయ్యి కోట్లు ఎక్కడివి...?

తెలంగాణ రైతులకు రైతు బం ధు ఇచ్చే తెలివి లేదు కానీ గాంధీ కుటుంబానికి మాత్రం 1000 కోట్లు ఇస్తాడంట, ఢిల్లీ కి ఇవ్వడానికే నీ దగ్గర 1000 కోట్లు ఉన్నాయంటే మరి నీ దగ్గర ఎన్ని కోట్లు ఉన్నట్టు?తెలంగాణ రైతులకు రైతు బంధు ఇచ్చే తెలివి లేదు కా నీ.. గాంధీ కుటుంబానికి మా త్రం 1000 కోట్లు ఇస్తాడంట, ఎవడబ్బ సొమ్మని గాంధీ కు టుంబానికి 1000 కోట్లు ఇ స్తా వ్? అని కెటిఆర్ ప్రశ్నిం చారు
గాంధీ కుటుంబానికే నువ్వు 1000 కోట్లు ఇస్తున్నావ్ అని అంటే నువ్వు ఎంత దోపిడీ చేస్తున్నావో అర్థమైతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అ దిలాబాద్ జిల్లా పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే బా ల్కొండ, ఎమ్మెల్యే పల్లా రాజే శ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యేసంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే,కె.పి. వివేకానంద గౌడ్, ఎమ్మెల్య, గ్యాదరి కిషోర్, మాజీ ఎమ్మె ల్యే,గొం గిడి సునీత, మాజీ ఎ మ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎ మ్మెల్యే, ఆర్మూర్, జాన్సన్ నా యక్ ఖానాపూర్ నియో జక వర్గ ఇంచార్జ్, గెల్లు శ్రీనివాస్, మాజీ చైర్మన్ తుంగ బలు సతీ శ్, పల్ల ప్రవీణ్, బిఆర్ ఎస్ వి నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వి మానాశ్రయ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, పట్టణ విస్తీ ర్ణంతో పాటు స్థానిక యువత కు ఉపాధి అవకాశాలు లభి స్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఆదిలాబాద్ విమానాశ్ర యం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లతో కలిసి ఆ యన సంబంధిత శాఖల అధి కారులతో ఉన్నత స్థాయి స మీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను యుద్ధ ప్రా తిపదికన పూర్తి చేయాలని ఆ దేశించారు. ప్రధానంగా రన్ వే విస్తరణకు సంబంధించి రహ దారుల మళ్లింపు, విద్యుత్ లై న్ల తరలింపు వంటి అంశాలపై ఆర్అండ్‌బీ, విద్యుత్, రెవె న్యూ శాఖల అధికారులు స మన్వయంతో పనిచేయాలని సూచించారు. భూసేకర ణలో భాగంగా ప్రభావితమయ్యే వ్య వసాయ భూములకు సంబం ధించి పూర్తి స్థాయి అంచనా లతో కూడిన నివేదికలను తక్ష ణమే సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా సమ స్యలు ఉంటే తమ దృష్టికి తీ సుకురావాలని, ప్రాజెక్టు ఆల స్యం కాకుండా ప్రతి అడుగు లోనూ పారదర్శకత పాటించా లని అధికారులను కోరారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడు తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల









సమన్వయంతో విమానాశ్ర య పనుల్లో నెలకొన్న సాంకే తిక అడ్డంకులను తొలగించేం దుకు కృషి చేస్తున్నట్లు తెలిపా రు. కేంద్ర ప్రభుత్వం నుంచి రా వాల్సిన అనుమతులు, నిధు ల విషయంలో తాము నిరంత రం పర్యవే క్షిస్తున్నామని, త్వర లోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు. సరిహద్దు జిల్లా అయిన ఆదిలాబాద్‌కు ఈ విమానాశ్ర యం ఒక వరంలా మారుతుం దని అన్నారు. ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ, విమానాశ్రయం రాకతో ఆది లాబాద్ జిల్లా పారిశ్రామికం గా, ఆర్థికంగా అద్భుతమైన వృద్ధిని సాధిస్తుందని పేర్కొ న్నారు. గత పాలకుల నిర్ల క్ష్యం కారణంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తి చేసేం దుకు ప్రస్తుత ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఎ యిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే రవాణా సౌకర్యాలు మె రుగుపడటమే కాకుండా, కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని, దీని ద్వారా స్థాని క యువతకు ఉపాధి మార్గా లు మెరుగవుతాయని ఆయ న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అద నపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, వి విధ శాఖలఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో తీవ్ర విషాదం

మొదటిపేజీ తరువాయి..

చెందిన ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులను భర్త రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), కుమారుడు శశాంక్ (24)గా గుర్తించారు. తొలుత మాధవిని రామరాజు, శశాంక్ ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం వారిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. హోటల్ వ్యాపారంలో నష్టం, అప్పుల వారి వేధింపులతో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. వీరు ఎన్నో ఏళ్లుగా హోటల్ బిజినెస్ చేస్తున్నారు. కానీ ఏం కష్టం వచ్చిందో తెలియదు? అర్ధాంతరంగా ఈ కుటుంబం తనువు చాలించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. తమ మృతికి ఆర్థిక భారం కారణం అంటూ సూసైడ్ నోట్ రాశారు. నిజంగానే వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయా? లేక పరువు పోతుందేమోనన్న భయంతో ముగ్గురు సూసైడ్‌కు పాల్పడ్డారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అంబర్ పేట్ లోని బాపూజీ నగర్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ల్యాండ్ మార్క్ హోటల్ యజమాని కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య పాల్పడ్డారు. మృతులను రామ్‌రాజ్, మాధవి, శశాంక్‌గా గుర్తించారు. హైదరాబాద్ అంబర్ పేట్‌లో ల్యాండ్‌మార్క్ హోటల్ యజమాని రామ్‌రాజ్ ఫ్యామిలీ సూసైడ్ చేసుకున్న వార్త స్థానికంగా కలకలం సృష్టించింది. రామ్ రాజ్ ఫ్యామిలీ ఎన్నో ఏళ్లుగా అంబర్‌పేట్‌లోనే నివాసం ఉ ంటున్నారు. సొంతిల్లు.. పెద్ద భవనం.. కోట్లలో ఆస్తులు ఉన్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967